నేషనల్ కరాటే, కుంగ్‌ఫూ చాంపియన్‌షిప్ ట్రోఫీ ఆవిష్కరణ



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

శ్రీహనుమాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో వచ్చేనెల 11వ తేదీన జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న 3వ నేషనల్ కరాటే, కుంగ్ ఫు చాంపియన్ షిప్ ట్రోఫీని బుధ వారం రాష్ట్ర ఫుట్ బాల్ సంఘం ఉపాధ్యక్షులు ఎన్పీ.వెంకటేశ్ ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా టోర్నీని విజయవంతంగా నిర్వహిం చాలని కోరారు. శ్రీహనుమాన్ కరాటే అసోసియేషన్ ఫౌండర్, సీనియర్ కరాటే మాస్టర్ కోటకదిర వెంకటేశ్ మాట్లాడుతూ కరాటే చాంపియన్ షిప్ లో తెలంగాణలోని పలు జిల్లాల నుంచి కరాటే విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. టోర్నీలో కతా, కుమితే, టీమ్ కతా, వెపన్ కతా విభాగాల్లో పోటీలు ఉంటాయని తెలిపారు.

నవతెలంగాణ

1

మహబూబ్‌నగర్

గురువారం | ఆగస్టు 01, 2024 | www.navatelangana.com

మహిళా సంఘాల అభివృద్ధికి కృషి

- మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

పట్టణంలోని అన్ని మహిళా సంఘాల అభివృద్ధికి కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ అన్నారు. బుధవారం కార్యాలయంలో నవ భారత పట్టణ మహిళా సమాఖ్య మహిళా సంఘాల ప్రతినిధులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో భవిష్యత్ కార్యాచరణ అన్ని అంశాలు రూపొందిస్తామని తెలిపారు. మహిళా గ్రూపులకు ఎటువంటి ఇబ్బందులూ ఉన్నా నేను ముందుండి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మీ వంతుగా పట్టణ పరిరక్షణకై దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో. మున్సిపల్ కమిషనర్ పవన్ కుమార్ , మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజా గొంతుక నవతెలంగాణ

- ఉద్యమాల రథసారథిగా మీడియా అవసరం
- అటు పాలకులకు ఇటు ప్రజలకు వారధిగా జర్నలిస్టులు
- నాలుగో స్తంభం లేనిదే ప్రజాస్వామ్యం పరిడవిల్లదు

నవతెలంగాణ 9 వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం

నవ తెలంగాణ - మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఏ అండలేని బడుగు బలహీన వర్గాల పక్షాన వారి గొంతుకై నినదించేది మీడియా అన్న అంశం మనకందరికీ తెలిసిందే. కార్మికులు రైతులు వివిధ ప్రభుత్వ రంగాలలో పనిచేస్తున్న ఉద్యోగులు మహిళలు తమ హక్కులకు భంగం కలిగినప్పుడు ప్రజలను చైతన్యం కలిగించే అంశా లను పత్రికల్లో రాసి పాఠకులకు చేర్చడంలో మీడియా అత్యంత కీలక భూమిక పోషిస్తుంది. నవ తెలంగాణ వంటి పత్రిక మీడియా రంగంలో ఉండి అనేక సమస్యలను పరిష్కారం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది. వెట్టి చాకిరీ విముక్తి బానిసత్వంపై తిరుగుబాటు, మూఢ నమ్మకాలు ,సాంఘిక దురాచారాలపై నవతెలంగాణ పత్రిక ప్రచురించే వ్యాసాలు చైతన్య కర దీపికలుగా పనిచేస్తాయి. సమాజంలో నాలుగో స్తంభంగా పిలువ బడుతున్న మీడియా నాటికి నేటికి ఏనాటికైనా ప్రజాస్వామ్యం నుంచి విడదీ యరానిదని మేధావులు, రాజకీయ విశ్లేషకులు , పండితులు , మహిళలు, ఉద్యోగులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

ప్రజా గొంతుక నవతెలంగాణ ..



సమాజంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా నాలుగో స్తంభం లాంటిది. ప్రజా గొంతుకగా పనిచేసే మీడియా లేకుండా ప్రజాస్వామ్యం మనుగడ సాగించలేదు. కార్మిక రైతు ఉద్యోగ మహిళా యువత విద్యార్థుల పక్షాన మాట్లాడే పత్రిక నవ తెలంగాణ.ఒక ఉద్యమ వేదిక చైతన్య స్ఫూర్తి ఆందోళన కారునిగా ఒక ఆర్గనైజర్ గా పనిచేసే నవతెలంగాణ వంటి ఇంకా మరెన్నో పత్రికలు సమాజం మార్పు కోసం ముందుకు రావాలని కోరుకుంటూ నవ తెలంగాణ 9వ వార్షికోత్సవం సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ తరపున శుభాకాంక్షలు.

- ఎండీ జబ్బార్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి, వనపర్తి.



సమాజంలో మూల స్తంభం లాంటివి పత్రికలు ..

ఒక భవనానికి నాలుగు స్తంభాలు ఎలా అవసరమో మీడియా సమాజంలో నాలుగో స్తంభం వంటి పాత్ర పోషిస్తుంది. ఇంతటి ప్రాముఖ్యత కలిగిన మీడియా పట్ల పాలకులు చిన్నచూపు చూడడం సరికాదు. నేటి రాజకీయ పార్టీలు పోకడలను ప్రజల తరపున ప్రశ్నించేవి మీడియా అనే విషయం నిర్వివాదాంశం. తెలంగాణలో ప్రజా పాలన నిర్వహిస్తున్నామని చెబుతున్న మన పాలకులు ప్రజల సమస్యలను పరిష్కారం చేయడంలో ఎందుకు వెనకా డుతున్నారు. అలాంటి సమస్యలను ప్రభుత్వం ముందుంచి పరిష్కారం అయ్యేవరకు అక్షర ఆయుధం ద్వారా పాలకుల మెడలు వంచేదే మీడియా

- ఒబేదుల్లా కొత్వాల్ ,మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ తెలంగాణ

నేను చూసిన నవతెలంగాణ భేష్..



సమాజంలో పత్రికల పాత్ర ప్రశంసనీయమైనది. పాలకులు వారు అను సరించే విధానాలు వారు అభివృద్ధి కోసం తీసుకు వస్తున్న జీవోలు సర్క్యు లర్లను పూర్తిస్థాయిలో అమలు చేయడానికి ప్రజలకు విషయాలను చేరడానికి పత్రిక రంగం ప్రధాన పాత్ర పోషిస్తుంది. విద్యార్థులు ఉద్యో గులు కార్మికులు, రైతుల సమస్యలను సైతం ప్రభుత్వాల దృష్టికి తీసు కొస్తుంది. ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసి వారికి అవగాహన కల్పించేందుకు మీడియా రంగం చేస్తున్న కృషి అభినందనీయం.

- డాక్టర్ గోవిందరాజులు, డీ ఈఓ, నాగర్‌కర్నూల్.

ప్రజాస్వామ్యానికి పత్రికలు పట్టుగొమ్మలు ..



ఏ ప్రజాస్వామ్య దేశంలోనైనా మీడియా లేనిదే హక్కులు అమలు కావు. ముఖ్యంగా పాలకవర్గాలను సమస్యల పట్ల స్పందించేలా చేయడం వీటి ప్రధాన లక్ష్యం. విద్యార్థి యువత కార్మికులు రైతులు చేస్తున్న ఉద్యమాలను ప్రచురించి పాలకవర్గాల దృష్టి పెట్టేల చేస్తుంది. దేశ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అవుతున్న తరుణంలో భవిష్యత్తు తరాలకు ఎలాంటి సమస్యలు రాకుండా పాలకవర్గాలను అప్రమత్తం చేయడంలో పత్రికలు ప్రధాన పాత్ర పోషిస్తాయి.

- వార్ల వెంకటయ్య, సీపీఐ రాష్ట్ర నాయకులు

ప్రజల చైతన్యవంతానికి పత్రికలు ..



మనది ప్రజాస్వామ్య దేశం. ప్రజల చేత ఎన్నుకోబడ్డ నాయకులే ఇక్కడ పరిపాలన చేస్తుంటారు. నియంతత్వం ఒంటెద్దు పోకడ వంటివి జరిగినప్పుడు పత్రికలు పాలకుల విధా నాలను ఎండగడతాయి. ప్రజలకు ఉపయో గపడే సం క్షేమ పథకాలను ప్రభుత్వాలు అమలు చేసిన ప్పుడు వాటిని ప్రజలకు తెలియజేయడంలో పత్రికలు కీలక పాత్ర పో షిస్తాయి. రైతులు కార్మికులు ప్రజలు ఉద్యోగుల సమస్యలను ఎజెండా చేసి మా ట్లాడే పత్రికలు అవసరం ఎంతైనా ఉం టుంది. నవతెలంగాణ పత్రిక వంటి భావజాలం కలిగినవి అవసరం. నవతెలంగాణ పత్రిక తొమ్మిదవ వార్షికోత్సవం సందర్భంగా పాఠకులకు ప్రచురణకర్తలకు సిబ్బందికి హార్దిక శుభాకాంక్షలు.

- సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి,
ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు .

మీడియాకు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించాలి..



స్వచ్ఛంద సేవా సంస్థలు , సామాజిక సంస్థలు ఎంత ముఖ్యమో మీడియా అంతకన్నా ముఖ్యంగా పనిచేస్తాయి. మీ డియా లేనిదే హక్కులు అమలు కావు. రాజ్యాంగపరంగా మనకు రావలసిన హక్కులను మీడియా ద్వారా ప్రజలు చైతన్య మవుతారు. మీడియా సైతం అనేక సమ స్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటుంది. సమాజంపట్ల చిత్తశుద్ధితో సమస్య లను వెలికి తీసే మీడియాను గౌరవించాలి. మీడియాకు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించాలి.

- చీమర్ల రమేష్ రెడ్డి ,
రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగర్ కర్నూల్.

భావజాలంతో కూడుకున్నది నవ తెలంగాణ పత్రిక..



పత్రికలు మన రాష్ట్రంలో అనేక ఉన్నాయి. నవ తెలంగాణ వంటి వామపక్ష భావజాలం కలిగిన పత్రికలు నీతి నిజాయితీతో ఎలాంటి స్వార్థం లేకుండా పత్రికలు పనిచేయాల్సిన అవసరం ఉంది. నవతెలంగాణ సమస్యల పట్ల రాజీలేని వార్తా కథనాలు ప్రచురించడం అభినం ద నీయం. ఎన్ని సమస్యలు వచ్చినా వ్యాపార ధోరణి కాకు ండా సామాజిక ధోరణితో పని చేసే నవతెలంగాణ వంటి పత్రికలు ఈ రాష్ట్రంలో ఉండడం అభినందనీయం శ్లాగనీయం.

- కోడిదల రాము, కాంగ్రెస్ జిల్లా నాయకులు

బడుగు, బలహీన వర్గాలకు చేయూత నవతెలంగాణ ..



సమాజంలో మీడియా పాత్ర అత్యంత ముఖ్యమైనది. హక్కులు హరించబడిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల పక్షాన నిలబడి తన గొంతుకగా పాలకవర్గాలను ప్రశ్నిస్తుంది. హక్కులకు భంగం కలిగినప్పుడు బానిసత్వం నియంతృత్వం రాజ్యం ఏలినప్పుడు బానిసత్వం ఆవరించినప్పుడు పత్రి కలు ప్రజల పక్షాన నిలబడతాయి. అట్లాంటి పత్రికలలో నవ తెలంగాణ మొదటి వరుసలో ఉం టుంది. నవతెలంగాణ 9వ వార్షికోత్సవం సందర్భంగా పాఠకలకు ప్రచురణ కర్తలకు యాజమాన్యానికి శుభాకాంక్షలు.

- సతీష్ మాదిగ , కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు

మాదకద్రవ్యాల నియంత్రణకు చర్యలు చేపట్టాలి

- మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన
- కలెక్టర్ విజియెందిర బోయి , ఎస్పీ డీ.జానకి



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

మాదకద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ విజియెందిర బోయి , ఎస్పీ డీ.జానకి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో నార్కోటిక్ కోఆర్డినేషన్ డిస్ట్రిక్ట్ లెవల్ కమిటీ మీటింగ్ నిర్వహించిన సమావేశంలో వారూ మా ట్లాడుతూ.. రేపటి సమాజ నిర్మాతలైన యు వత డ్రగ్ మహమ్మారి భారిన పడకుండా కాపా డవలసిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. డ్రగ్స్ నిర్మూలనకై అన్ని శాఖలకు చెందిన అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. విద్యాలయాల వద్ద 100 మీటర్ల వ్యవధిలో ఎలాంటి పాన్ షాప్ లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు ఉండటానికి విలులేదని అన్నారు.ప్రభుత్వ, ప్రైవేట్ పాఠ శాలలో నెలవారి పేరెంట్ టీచర్ మీటింగ్ లో భాగంగా డ్రగ్ నిర్మూలనపై చర్చించాలని, విద్యార్థులు ఎవరైనా డ్రగ్ కు అలవాటు పడుతున్నారా అని, వారి కదలి కలను గమ నించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యా సంస్థలలో యాంటీ డ్రగ్ కమిటీని ఏర్పాటు చేయాలని, డ్రగ్ ఆనవాళ్లు ఉన్నట్లైతే అధికా రులకు తెలియజేయాలని, విద్యార్థులు డ్రగ్ బానిసలైతే డి-అడిక్షన్ సెంటర్లకు పంపి కౌన్సెలింగ్ ఇప్పించడం జరుగుతుందని అన్నారు. డ్రగ్ ఇన్స్పెక్టర్స్ తమ తమ ఏరియాలలో గల వివిధ ఫార్మా కంపెనీలపై నిఘాఉంచాలని, ప్రతి నెల తనిఖీ చే యాలని సూచించారు. జిల్లాలో మాదక ద్రవ్యాల దుర్విని యోగం, గంజాయి సాగు, అక్రమ రావాణాపై ఉక్కు పాదం మోపాలని అధికారులకు సూచించారు. రైతులు ఎవరైనా గంజాయి సాగు చేసిన, అంతర్ పంటగా వేసిన సంబంధిత రైతుల భూమిని జప్తు చేయడం జరుగు తుందన్నారు. జిల్లాలో డ్రగ్ సంబంధిత సమాచారం ఉన్నట్లైతే జిల్లా పోలీస్ కంట్రోల్ రూం నెంబర్ 8712659360 కు సమాచారం అందించాలని జిల్లా ప్రజలకు సూచించారు. అనంతరం ఎస్పీ డీ.జానకి, ఐపీఎస్ మాట్లాడుతూ.. వివిధ శాఖల మధ్య సమన్వ యనంతో సమాచారాన్ని పరస్పరం షేర్ చేసుకోవడం వలన గంజాయి, డ్రగ్ సంబంధిత తదితర నేరాలలో సత్ ఫలితాలు రాబట్ట వచ్చు అని అన్నారు. డ్రగ్ నిర్మూలకై జిల్లా పోలీసు శాఖ తరపున్న వివిధ రకాల అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ.. సోషల్ మీడియా పోస్టర్ల ద్వారా చైతన్య పరచడం జరుగుతుందని అన్నారు. డ్రగ్స్, గంజాయి సాగు, అక్రమ రవాణా పై జిల్లా పోలీసు శాఖ ఉక్కు పాదం మోపుతూ.. జిల్లా వ్యాప్తంగా విస్తృత స్థాయిలో దాడులు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో మాదక ద్రవ్యాల ఆనవాళ్లు ఉన్నట్లైతే జిల్లా పోలీస్ కంట్రోల్ రూం నెంబర్ 8712659360కు సమాచారం అందించాలని సూచించారు. ఈ సేవాలు 24ľ7 అందుబాటులో ఉంటాయని అన్నారు. జిల్లా ఎక్సైజ్ అసి స్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ విజయ భాస్కర్ రెడ్డి, మహి ళా శిశు సంక్షేమ శాఖ అధికారి జరీనా బేగం, డీఎస్పీలు వేంకటేశ్వర్లు, రమణా రెడ్డి, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

3 4 తేదీలలో ఏఐటీయూసీ కార్మిక చైతన్య సదస్సు

- లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి
- ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పీ.సురేష్



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

ఆగస్టు 3,4 తేదీలలో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాల కార్మిక వర్గానికి రాజకీయ, ఆర్థిక, సామాజిక, కార్మిక చట్టాలు తది తర అంశాలపై కార్మిక చైతన్య సదస్సులు నిర్వహి స్తున్నట్లు ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పీ.సురేష్ తెలిపారు.బుధవారం మహబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి ప్రాంగణంలో కార్మికులతో కలిసి కార్మిక చైతన్య సదస్సుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో 1920 అక్టోబర్ 31న సంపూర్ణ స్వాతంత్రం లక్ష్యంతో ఏఐటీయూసీ ఏర్పడ్డదని, బ్రిటిష్ వారితో విరోచితంగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నేడు అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం బడా పారిశ్రామిక వేత్తలకు కంపెనీ యాజమాన్యాలకు అనుకూలంగా నాలుగు కోడ్ లను తెచ్చి దాదాపు 48 కార్మిక చట్టాలను రద్దు చేసిందని ధ్వజమెత్తారు. ప్రభుత్వ రంగాలను నిర్లక్ష్యం చేస్తున్నారని లాభాల బాటల పయనిస్తున్న గవర్నమెంట్ సెక్టార్లని విధ్వంసం చేస్తూ నష్టాల పేరుతో ప్రైవేటీకరణకు పూను కుంటున్నారని అన్నారు. దేశంలో సంపద సృష్టికి మూలమైన కార్మిక వర్గ సంక్షేమానికి తగిన బడ్జెట్ కేటా యింపులు చేయకుండా కార్మికుల ఉసురు తీస్తున్నారని ఆరోపించారు. దేశంలో కోట్లాదిమంది అసంఘటిత కార్మికులు కనీస వేతనాలకు నోచుకోక వెట్టిచాకిరీకి గురవు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పీఎఫ్,ఈఎస్ఐ లాంటి చట్టాలకు విరుద్ధంగా నూతన ఆర్డినెన్స్ లు తీసుకొస్తున్నారని అన్నారు. కనుక కార్మిక వర్గాని చైతన్యం చేసేందుకు కార్మిక చైతన్య సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ సదస్సులకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్నిరంగాల కార్మికులు హాజరై విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్ర మంలో తెలంగాణ మెడికల్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ) ఉమ్మడి జిల్లా కోశాధికారి కోటేశ్వర్ రెడ్డి, తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ బ్రాంచ్అధ్యక్షులు బీ. చెన్నయ్య కాంట్రాక్టర్, ఔట్ సోర్సింగ్ యూ నియన్ నాయకులు, కార్మికులు బుచ్చన్న కర్ణ, శ్రీశై లం, ఏ.యాదయ్య, కే.శ్రీనివాసులు, వెంకటేష్, శైల జా, అలివేల,అంజలమ్మ, నాగమ్మ, లక్ష్మమ్మపాల్గొన్నారు.

జానయ్యకు డాక్టరేట్



నవ తెలంగాణ - మహ బూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ వారు స్వచ్ఛంద సేవా కార్యక్ర మాలను గుర్తించి ప్రముఖ ఉపాధ్యాయులు సామాజిక ఉద్యమకారులు కే జానయ్యకు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. సత్యసాయి ఆడిటోరియం ఢిల్లీలో డాక్టరేట్ ఇచ్చి సత్కరించారు. భారత రాజ్యాంగ ఈ సందర్భంగా డాక్టరేట్ స్వీకర్త జానయ్య మీడియాతో మాట్లాడుతూ చట్టాలను అనేక సభల్లో వివరించడం జరిగిందిని, ప్రజా సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయడం గౌరవంగా ఉందని అన్నారు. ప్రధానంగా మూఢనమ్మకాలు , అంట రానితనం, మత మౌఢ్యం తదితర అంశాల మీద వివరించడం తదితర అనేక కార్యక్రమాలను చేసి ప్రజలను చైతన్యవంతం చేయగలిగానని పేర్కొన్నారు. అనేక గ్రామాల్లో దేవాలయాల్లో ప్రవేశాలు కూడా చూపించడం, కులమతాలకు అతీతంగా ప్రభుత్వ ఫలాలు ప్రజలకు చేరాలని అభిప్రాయపడ్డారు. భారత రాజ్యాంగ చట్టాలకు అనుగుణంగా ప్రతిఒక్కరూ నడుచుకోవాలని అన్నారు. పాఠశాలలో విద్యార్థుల కు స్టడీ మెటీరియల్ ఇప్పించుట , వివిధ రకాల పోటీ పరీక్షలు పెట్టి ప్రతిభను వెలికి తీయుట వారికి నగదు రూపేణ , వస్తు రూపేణ బహుమతులు అందజేయుట, పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం, కరోన కాలంలో నిరాశ్రయులకు, అనాథాలకు అన్నదానం చేయడం జరిగిం దని పేర్కొన్నారు. నిరుపేదలకు వంట సరుకులు ఇవ్వడం జరిగిందని, ఇత్యాది సేవా కార్యక్రమాలను గుర్తించి తనకు గౌరవ డాక్టర్ ఇవ్వడం మరింత బాధ్యతను పెంచిందని అన్నారు. తమిళనాడు ఎంపీ రాజా మహేంద్రసింగ్ డాక్టర్ మానువల్ వెంకటేశం మందిర్ సింగ్ సంగ్రపియ రాహుల్ సంపత్ కుమార్ చాందు బొహరలు జూలై 28న చేపట్టిన సత్కారంలో పాల్గొన్నారు.

5న సీతాఫలం సేకరణ వేలం

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

మహమ్మదాబాద్ రేంజ్ పరిధిలో 2024 సంవత్సరమునకు సీతాఫలాలు సేకరించుట (వీ.ఎస్.ఎస్. లకు కేటాయించిన అటవీ ప్రాంతం మినహా) కు ఆగస్టు 5న జిల్లా అటవీ శాఖ కార్యాలయం వేలం నిర్వహిస్తున్నట్లు జిల్లా అటవీ శాఖ అధికారి సత్యనారాయణ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. జిల్లాలో ఆసక్తి గల వారు రూ. 5వేల ధరావత్ చెల్లించి వేలంలో పాల్గొన వచ్చునని తెలిపారు. డివిజన్ కాంప్లెక్స్‌లో ఉదయం 11.30 గంటలకు వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మిగతా వివరములకు అటవీ శాఖ మహబూబ్‌నగర్ కార్యాలయ పనిదినం సమయంలో సంప్రదించాలని కోరారు.

పోలీస్ అధికారికి ఘన సన్మానం



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

పోలీస్ శాఖలో సుదీర్ఘకాలం పనిచేసి పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారికి జిల్లా ఎస్పీ జానకి ఘనంగా సత్కరించారు. బుధవారం జిల్లా పోలీస్ 1లో జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ 36 సంవత్సరాలు విధులు నిర్వహించిన బీ.మోహన్‌ను ఘనంగా సత్కరించారు. క్రమశిక్షణతో పోలీస్ శాఖలో పని చేస్తూ ప్రజలకు సేవలు అందించిన మోహన్‌ని ఎస్పీ ప్రత్యేకంగా అభిన ందించారు. పదవీ విరమణ అనంతరం ప్రభుత్వం నుంచి వారికి చెందాల్సిన అన్నిరకాల ఫలాలను త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులకు సూచించారు. అనంతరం పదవీ విరమణ పొందిన పోలీసు అధికారిని కుటుంబాల ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడపాలని సూచించారు. భవిష్యత్తులో ఏ విధమైన సహాయం కావాలన్నా వెంటనే తమను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీ.ఎస్.పీ రమణా రెడ్డి, ఏవో రుక్మిణి బాయి, రాంరెడ్డి, ఎస్పీ సీసీ, శ్రీను అడ్మిన్, కృష్ణయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాన్ని కాపాడుకుందాం : ఎంపీడీవో

- ఇంటి యజమానులకు నోటీసులు జారీ



నవతెలంగాణ - బాలానగర్

ప్రభుత్వ స్థలాన్ని కాపాడుకుందామని ఇన్చార్జి ఎంపీడీవో విజయ కుమారి అన్నారు. బుధవారం ప్రభుత్వ స్థలం ఆక్రమణలకు గురికావడంతో మండల అభివృద్ధి కార్యాలయ సిబ్బంది కబ్జాకు గురైన స్థలాన్ని పరిశీలించారు. బాలానగర్ మండలకేంద్రంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఒకే దగ్గర ఉండాలని గతంలో ప్రజా ప్రతినిధులు మండల అభివృద్ధి కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం, గ్రామీణ అభివృద్ధి, వెలుగు, వ్యవసాయ శాఖ, గ్రంథాలయ శాఖ అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఒకే దగ్గర ఉండాలని ఏర్పాటు చేశారు. ప్రైవేట్ వ్యక్తులు ప్రహరీ పైనే గోడలు నిర్మించుకున్న వైనాన్ని ఇన్చార్జి ఎంపీడీవో విజయ కుమారి, పర్యవేక్షణాధికారి రాజశేఖర్, గ్రామ కార్యదర్శి జగన్ నాయక్ పశీలించి ప్రహరి గోడ పైన నిర్మించిన గోడలను తొలగించాలని నోటీసులను జారీ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ కార్యాలయ స్థలాన్ని ప్రైవేట్ వ్యక్తులు ఆక్రమిస్తుంటే గతంలో ఉన్న ప్రజా ప్రతినిధులు. అధికారులు నిలిపివేయాలి కదా అని ప్రశ్నించారు. ఆఫీస్ ముందున్న ప్రహరీని నిలిపివేయాలి కదా అని ప్రశ్నించారు. నాలుగు రోజుల్లో సమాచారం ఇవ్వాలని లేనిపక్షంలో పోలీస్ కేసులు పెట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.

ఉద్యోగులకు పదవీ విరమణ సహజం : మాజీ ఎంపీపీ



గట్టు : ఉద్యోగులకు పదవి విరమణ సహజం అని మాజీ ఎంపీపీ విజయ్‌కుమార్ అన్నారు. గద్వాల జిల్లా ప్రజలకు సాగునీరందించడంలో 37 సంవత్సరాలుగా అవి శ్రాంత సేవలందించి పదవీ విరమణ చేస్తున్న జిల్లా నీటిపారుదల శాఖ పర్యవేక్షణ ఇంజినీర్ శ్రీనివాసరావు సేవలను గుర్తు చేసుకుంటూ బుధవారం జిల్లాకేంద్రంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో జిల్లా నీటిపారుదల శాఖ పర్యవేక్షణ ఇంజినీర్ శ్రీనివాస రావు విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేశారన్నారు. జూరాల, నెట్టెంపాడు ప్రాజెక్టు , తుమ్మిల్ల లిఫ్ట్ ఇరిగేషన్ , ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న గట్టు లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణం ద్వారా చిన్నోనిపల్లి, ఆలూరు ఆర్ అండ్ ఆర్ సెంటర్ లో డ్రైన్ లు,లింకు రోడ్లు, ప్రభుత్వ కార్యాలయాలు నిర్మాణం చేపట్టడంలో పూర్తిగా సహకరించారన్నారు. ఆయన శేష జీవితాన్ని ఆనందంగా గడపాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.

డా.స్రవంతికి ఘన సన్మానం



నవతెలంగాణ - ధరూర్

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డా.స్రవంతిని వైద్య సిబ్బంది బుధవారం ఘనంగా సన్మానించారు. గత నాలుగు సంవత్సరాలుగా మెడికల్ ఆఫీసర్ గా మూడు సంవత్సరాలు ఎంసిహెచ్ ప్రోగ్రాం ఆఫీసర్‌గా విజయవంతంగా విధులు నిర్వహించారు. ప్రభుత్వ జనరల్ ట్రాన్స్ ఫర్ లో నీలోఫర్ హాస్పిటల్ కు ఆర్ఎంఓ గా బదిలీ అయ్యారు. ఈ కార్యక్రమంలో లైఫ్ చేంజ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పరుశురాముడు ప్రభాకర్ గోపాల్, వైద్య సిబ్బంది ఏఎన్ఎంలు, ఆశా వర్కర్‌లు పాల్గొన్నారు.

పోచమ్మ బోనాల్లో.. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్



నవతెలంగాణ - హన్వాడ

మండల పరిధిలోని టంకర గ్రామంలో పోచమ్మ బోనాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి వీ శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. పోచమ్మ తల్లికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు గ్రామాలలో ఆషాడ మాసంలో ప్రతి గ్రామంలో బోనాల పండుగలు ఘనంగా జరుపుకుంటారని ఇది మన సాంప్రదాయం అని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాలరాజ్ మండల పార్టీ అధ్యక్షుడు కర్ణాకర్ గౌడ్ కొండ లక్ష్మయ్య చెన్నయ్య జంబులయ్య శ్రీనివాసులు బసిరెడ్డి పలువురు పాల్గొన్నారు.

మహిళలను అవమానపర్చే విధంగా మాట్లాడడం సరికాదు

- మాజీ జెడ్పీటీసీ మాజీ జెడ్పీటీసీ బాసు శ్యామల, హనుమంతు నాయుడు



గట్టు : అక్కలను నమ్ముకుంటే ముంచుతారనడం సీఎంకు తగదని గట్టు మండల మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల, హనుమంతు నాయుడు అన్నారు. బుధవారం అసెంబ్లీ సాక్షిగా మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డిని అవమానపర్చే విధంగా వ్యా ఖ్యాలు చేయడం సరికాదన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .చర్చకు సంబంధం లేకుండా వ్యక్తిగత కక్షతో అక్కలను నమ్ముకుంటే ముం చుతారని, అక్కలను నమ్ముకుంటే బతుకు బస్ స్టాండ్ అనడం అంటే మహిళలందరిని అవమాని ంచినట్లేనని ఈ వ్యాఖ్యలు ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వారికి తగదని అన్నారు. ఎన్నో పార్టీలు మారిన రేవంత్ రెడ్డి ఒక్క పార్టీ మారిన సబితను విమర్శించడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది అని అన్నారు. మహిళా కంట కన్నీరు ఒలికితే రాజ్యాలే పోయాయన్న విషయాన్ని గుర్తుచేశారు. 10ఏండ్లలో మహిళలను కంటిరెప్పలా కాపాడిన ఘనత కేసీఆర్ కి దక్కిందని, రాష్ట్రంలో మహిళకు భద్రత లేదని, అత్యాచారాలు పెరిగిపోయాయని, ఒక్కరోజు రాష్ట్రంలో మూడు లైంగిక దాడులు మహిళపై జరిగాయని అన్నారు. ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఉండడాన్ని తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రి అవమానానికి కొనసాగింపుగా డిప్యూటీ సీఎం ఏ ముఖం పెట్టుకొని అసెంబ్లీకి వచ్చారని అనడాన్ని తీవ్రంగా ఖండించారు.

మాజీ ఎంపీటీసీ మృతి

బాలానగర్ : బాలానగర్ మండలంలోని ఉడిత్యాల గ్రామానికి చెందిన ఉల్లి జగదాంబ బుధవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు మాజీ సర్పంచ్ వీ. శరణప్ప తెలిపారు. ఆమె ఎంపీటీసీగా కొనసాగుతున్న సమయంలో గ్రామంలో అనేక సమస్యలు పరిష్కరించినట్లు తెలిపారు.

రోడ్డు విస్తరణ పనుల నివేదిక ఇవ్వాలి : కలెక్టర్

నవతెలంగాణ- వనపర్తి రూరల్

జిల్లాలోని వివిధ రోడ్ల విస్తరణకు సంబంధించిన సమస్యలు ఉంటే నివేదికలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ చాంబర్లో రోడ్డు భవనాల ఇంజనీరింగ్ అధికారులు, టౌన్ ప్లానింగ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్‌తో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో రోడ్లకు సంబంధించిన మరమ్మతులు రోడ్డు విస్తరణకు ఉన్న ఆటంకాలు, ఇబ్బందులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. హైదరాబాద్ వయా బిజినేపల్లి, పానగల్, పెబ్బేరు రోడ్డు మరమ్మతులు విస్తరణ పనులకు ఉన్న ఇబ్బందులు , ఆటంకావాలపై నివేదికను అందజేస్తే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. చిన్నచిన్న ఆటంకాలను అధిగమించి పనులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మిగిలిన సమస్యలు ఉంటే ప్రతిపాదనలు సిద్ధం చేసి ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, రోడ్లు భవనాల శాఖ కార్యనిర్వాక ఇంజనీర్ దేశ్యా నాయక్, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, టౌన్ ప్లానింగ్ అధికారి తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ



నవతెలంగాణ-అమరచింత

అమరచింత మండల పరిధిలోని నందిమల్ల క్యాంపు సమీపంలో బుధవారం అమరచింత పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా వాహనాలకు సంబంధించిన పత్రాలు, లైసెన్స్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనాలు నడిపే వారికి తప్పకుండా లైసెన్సు కల్గిఉండాలని, మైనర్లు నడిపితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆలాగే జూరాల ప్రాజెక్టును సందర్శించే ప్రయాణికులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తనిఖీలో కానిస్టేబుల్ అబ్దుల్ కలాం, మహబూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి

- రోగులకు 24 గంటలు వైద్య సేవలందించాలి
- కలెక్టర్ ఆదర్శ్ సురభి



రోగులతో మాట్లాడుతున్న కలెక్టర్

నవతెలంగాణ- వనపర్తి రూరల్

ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచడంతోపాటు 24 గంటలు వైద్య సేవలు అందించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి వైద్య సిబ్బందిని ఆదేశించారు. బుధవారం ఆయన అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి జిల్లా మాత శిశు ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలు, వైద్య సిబ్బందికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. చిన్న పిల్లల, ప్రసూతి వార్డు, శస్త్ర చికిత్స, ఎస్ఎన్‌సి యు గదులను పరిశీలించారు. ప్రతిరోజు ఎన్ని ఓపీలు నమోదు అవుతున్నాయి, ప్రసవాలు ఎన్ని , ఇతర ఆసుపత్రులకు రెఫర్ చేసిన కేసుల పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ వైద్య సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉంటూ రోగులకు మెరుగైన వైద్యం అందించాలని, ప్రైవేటు ఆసుపత్రులకు పంపించకుండా ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు అధికంగా జరిపించే విధంగా కృషి చేయాలని వైద్యులను ఆదేశించారు. వీరి వెంట ఆర్ఎంఓ డాక్టర్ బంగారయ్య, గైనకాలజిస్ట్ అరుణకుమారి తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయులను తరలించేందుకు ఏర్పాట్లు

పదోన్నతి పొందిన ఉపాధ్యాయులతో శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లాల్ బహదూర్ స్టేడియంలో నిర్వహించనున్న ప్రత్యేక సభకు జిల్లా నుండి ఉపాధ్యాయులను తరలించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా విద్యాశాఖ, సంక్షేమ శాఖల అధికారులతో మండల విద్యాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి అభినందన సభకు జిల్లా నుంచి 550 మంది ఉపాధ్యాయులను తరలించేందుకు ఏర్పాటు చేయాలన్నారు. ఉపాధ్యాయులు శుక్రవారం ఉదయం 6:30 గంటలకు పాలిటెక్నిక్ కళాశాల మైదానానికి చేరుకునేలా ప్రణాళిక చేసుకోవాలని డీఈవోను ఆదేశించారు. ప్రతి బస్సుకు ఒక నోడల్ అధికారి ఉండాలని సూచించారు.

అభ్యసన సామర్థ్యాలపై ఉపాధ్యాయులకు శిక్షణ



శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంఈవో జయరాములు

నవతెలంగాణ -పెబ్బేరు

పెబ్బేరు, శ్రీరంగాపూర్ మండలంలోని ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు బుధవారం పెబ్బేరు బాలికోన్నత పాఠశాలలో తెలుగు, ఆంగ్లం, గణితం మీద న్యాస్ పరీక్ష విధివిధానాలు, ఆశించిన అభ్యసన సామర్థ్యాలు, ప్రశ్నల సరళిపై ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి జయరాములు మాట్లాడుతూ విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల మదింపుతో పాటు ఉపాధ్యాయల, ప్రధానోపాధ్యాయుల మనోభిప్రాయాలను తెలుసుకొని తదనుగుణంగా జాతీయ స్థాయిలో విద్యా విధానంలో మార్పులు, చేర్పులకు కేంద్ర ప్రభుత్వం ప్రతి 3 సంవత్సరాలకు ఒకసారి దేశ వ్యాప్తంగా న్యాస్ పరీక్ష నిర్వహిస్తుందని, ఈ పరీక్షలో వనపర్తి జిల్లాను అగ్రగామిగా నిలపాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారులు విష్ణువర్ధన్‌రావు, హనుమంతు, గుమ్మడం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నరసింహారావు, రిసోర్స్ పర్సన్లు శివ శంకర్ యాదవ్, వసంతపురం రాజు, రవి, రాఘవేంద్ర సాగర్, చిన్న స్వామి, ఈశ్వర్, శ్రీనివాసులు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచాలి

- కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు భగత్



నవతెలంగాణ-పాన్‌గల్

పెరిగిన ధరలకనుగుణంగా హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు భగత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బుధవారం కేవీపీఎస్ నాయకులు పాన్‌గల్ మండల కేంద్రంలోని సంక్షేమ హాస్టల్స్, కస్తూర్బా పాఠశాలను సందర్శించి విద్యార్థుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై నెల 15 రోజులు అవుతున్నా హాస్టల్ విద్యార్థులకు పెట్టెలు, గ్లాసులు, ప్లేట్లు, దుప్పట్లు, బెడ్లు ఇవ్వలేదని అన్నారు. విద్యార్థుల సంఖ్య కనుగుణంగా మరుగుదొడ్లు బాత్రూములు లేవన్నారు. కస్తూరిబా బాలికల పాఠశాలలో మౌలిక వసతులు సరిగా లేక ఆడపిల్లలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలని పెండింగ్‌లో ఉన్న ప్యాకెట్ మనీ డబ్బులు వెంటనే ఇవ్వాలని మెనూ సక్రమంగా అమలు చేయాలని విద్యార్థులకు నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆట వస్తువులు క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేయాలన్నారు. హాస్టల్ విద్యార్థుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వం మెస్ చార్జీల పెంపుకు బడ్జెట్ పెంచాలని విద్యార్థుల హెల్త్ చెకప్‌కు డాక్టర్లను నియమించాలని కోరారు. ప్రభుత్వం సమస్యలను పరిష్కరించకుంటే దశల వారిగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

పాలకుల నిర్లక్ష్యం.. విద్యార్థులకు శాపం..



- ఉపాధ్యాయులు లేక వేరే పాఠశాలకు మార్చిన తల్లిదండ్రులు
- ప్రతి రోజూ..14 కిలో మీటర్ల నడక
- ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

తెలంగాణ- ఆత్మకూర్

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి ప్రభుత్వ విద్యను బలోపేతం చేస్తామని ప్రకటిస్తున్న పాలకుల నిర్లక్ష్యంతో ఉన్నత పాఠశాలగా మారిన ప్రథమికోన్నత పాఠశాల తిరిగి అదేస్థికి వచ్చిందని ఆత్మకూరు మండలంలోని మూలమల్ల గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామం లోని ప్రాథమికోన్నత పాఠశాలను ప్రతి సంవత్సరం ఒక తరగతి పెంచుతూ 2017-18 సంవత్సరం పదో తంగతి వరకు ఉన్నతీకరించారు. ప్రథమికోన్నత పాఠశాలను ఉన్నత పాఠశాలగా కొనసాగించడానికి అనుమతిచ్చిన విద్యాశాఖ అధికారులు తరగతులకు తగ్గ ఉపాధ్యాయ పోస్టులను మంజూరు చేయలేదు.. ఉన్నత పాఠశాలగా మారడంతో తమ పిల్లలు వేరే ఊరికి వెళ్లాల్సిన అవసరం లేదనుకున్న గ్రామస్తులు ఉన్న ఉపాధ్యాయులకు తోడుగా తమ సొంత ఖర్చులతో విద్యా వలంటర్లను ఏర్పాటు చేసుకొని గత విద్యాసంవత్సరం వరకు పదో తరగతి వరకు కొనసాగించారు. ఈవిద్యా సంవత్సరం ప్రారంభం నాటికి పదో తరగతిలో 35, 9వ తరగతిలో 17 మంది విద్యార్థులు ఉన్నారు. ప్రభుత్వం ఇటీవల ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు చేపట్టడంతో పాఠశాలలో ఉన్న ముగ్గురు స్కూల్ అసిస్టెంట్లు ఇతర ప్రాంతాలకు వెళ్లారు. ప్రస్తుతం ఇక్కడ ఇద్దరు స్కూల్ అసిస్టెంట్లు (మ్యాథ్స్, సోషల్) ఉన్నారు. వారు 6, 7, 8, 9, 10వ తరగతి విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నారు. తొమ్మిది మంది ఉపాధ్యాయులు అవసరం ఉన్న పాఠశాలలో ప్రస్తుతం ఇద్దరు స్కూల్ అసిస్టెంట్ మాత్రమే ఉన్నారు. ఈ విద్య సంవత్సరమైన ప్రభుత్వం ఉపాధ్యాయులను నియమిస్తారని ఎదురు చూసిన విద్యార్థులకు నిరాశే మిగిలింది. రెండు నెలలుగా ఉన్న ఉపాధ్యాయులతో చదువులు కొనసాగిస్తూ అవస్థలు పడ్డ విద్యార్థులను తల్లిదండ్రులకు విషయం తెలపడంతో తమ పిల్లల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని 9, 10 తరగతులు చదువుతున్న విద్యార్థుల టీసీలు తీసు కొని ఆత్మకూరులో బాలిక లు, బాలుర ఉన్నత పాఠశాల్లో చేర్పించారు. దీంతో పాఠశాలలో 6,7,8 తరగతులు కొనసాగుతు న్నాయి. దీంతో గ్రామానికి చెందిన 9, 10వ తరగతి విద్యార్థులు ప్రతి రోజూ 7 కిలో మీటర్లు (రానూ పోను 14 కిలో మీటర్లు కాలినడకన ఆత్మ కూ రు పాఠశాలలకు వెళ్లి వస్తున్నారు. అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం వల్లే తమ పిల్లలు ఇబ్బం దులు పడాల్సిన పరిస్థితి నెలకొందని మూలమల్ల గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పట్టికైనా స్థానిక ఎమ్మెల్యేతో పాటు సంబంధిత అధికారులు స్పందించి ఉపాధ్యాయులు నియమించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

> పాలకులు, అధికారుల నిర్లక్ష్యం విద్యార్థులకు శాపంగా మారింది. తరగతుల పెంపునకు అనుమతిచ్చిన విద్యాశాఖ అందుకు తగ్గ ఉపాధ్యా య పోస్టులు మంజూరు చేయక పోవడంతో తమ పిల్లల చదువులపై ఆందోళన చెందిన తల్లిదండ్రులు వేరే పాఠశాలకు మార్చడంతో ప్రతి రోజూ 14 కిలోమీటర్ల కాలి నడకన వెళ్తున్న ఆవిద్యార్థుల బాధలు వర్ణనాతీతం..

ప్రస్తుతం ఇద్దరమే ఉన్నాం

ప్రధానోపాధ్యాయుడు వెంకటయ్యను వివరణ కోరగా తాను ఇటీవలే బదిలీపై వచ్చానని అప్పటికే 9,10వ తరగతి విద్యార్థులు టీసీలు తీసుకొని వెళ్లారన్నారు. ప్రస్తు తం 6,7,8 తరగతులకు ఇద్దరమే (గణితం, సోషల్) ఉపాధ్యా యులం ఉన్నాం. 63 మంది విద్యార్థులకు పాఠాలు బోధిస్తు న్నాం. తెలుగు, హిందీ, పండిత్‌తో పాటు ఇంగ్లీష్, సైన్స్ టీచర్లు లేకపోవడంతో విద్యార్థులకు నష్టం కలిగే అవకాశం ఉంది. కావున ప్రభుత్వం, గ్రామ దాతలు సహకరించి కనీసం వాలంటీర్లనైన ఏర్పాటు చేయాలని కోరుతున్నాం.

- వెంకటయ్య, ప్రధానోపాధ్యాయుడు

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం

మూలమల్ల ఉన్నత పాఠశాలకు ఉపాధ్యాయులను నియమించాలని కొన్ని సంవత్సరాల నుంచి ఉన్న తాధి కారుల దృష్టికి తీసుకెళ్లాం. ప్రభుత్వ స్కూల్ అసిస్టెంట్ పోస్టులు మంజూరు చేయలేదు. గత విద్యా సంవత్సరం గ్రా మస్తుల సహకారంతో వలంటీర్లను నియమించి 9, 10 వరకు తరగతులు కొనసాగించాం. ప్రస్తుతం బదిలీలో ఎవ రూ రాకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు టీసీలు తీసు కొని వెళ్లారు. ప్రస్తుతం పాఠశాలలో 6,7,8, తరగతులు కొనసాగుతున్నాయి. ఉపాధ్యాయుల నియామకంపై ఉన్న తాధికారుల దృష్టికి తీసుకు వెళ్తాం.

- భాస్కర్ సింగ్, మండల విద్యాధికారి

నడుచుకుంటూ వెళ్తునాం: విద్యార్థులు

గ్రామం మీదుగా ఆత్మకూరుకు వెళ్లే గద్వాల డిపో బస్సు కొంతకాలంగా రావడం లేదు. దీంతో ఆత్మకూరు ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు నడచుకుంటూ వెళ్తున్నాం. ఆలస్యమైతే డబ్బులు లేక బైక్ వారిని లేదా ఆటోవాళ్లని వేడుకొని ఎక్కి వెళ్తాం. ఉదయం , సాయంత్రం నడవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం.

ఆటోకు వెళ్తున్నాం: విద్యార్థినులు

ఆత్మకూరు బాలికల ఉన్నత పాఠశాలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బంది పడుతున్నాం. బస్సు లేక పోవడంతో అందరం కలిసి ఒక ఆటో మాట్లాడుకుని నెలకు ఒక్కొక్కరం 900 రూపాయల చెల్లిస్తున్నాం. ఉర్లొని పాఠశాలలో ఉపాధ్యాయలు ఉంటే మాకు ఇబ్బందులు తప్పేవి.

డబల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి

- మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి



అసంపూర్తిగా ఉన్న డబల్ బెడ్ రూం ఇండ్లను పరిశీలిస్తున్న నిరంజన్‌రెడ్డి

నవతెలంగాణ- పెబ్బేరు

బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం పెబ్బేరు మండలంలోని పాత పల్లి, గుమ్మడం గ్రామాలలో నిర్మాణంలో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకల డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం మంగళవారం కలెక్టర్ ఆదర్శ్ సురభితో భేటీ అయినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో డబల్ బెడ్ రూమ్స్ నిర్మాణాలను పరిశీలించానన్నారు. తన హయాంలో పాతపల్లిలో 50 , గుమ్మడంలో 100 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేశానన్నారు. కేసీఆర్‌ను ఒప్పించి గజ్వేల్ తర్వాత అత్యధిక డబల్ బెడ్ రూం ఇండ్లు వనపర్తి నియో జకవర్గానికి మంజూరు చేయించానని తెలిపారు. గుమ్మడంలో 100 ఇండ్లకు గత ప్రభుత్వంలో పూర్తి స్థాయిలో నిధులు మంజూరు చేయించి కాంట్రాక్టర్ వెంటపడి పూర్తి చేయించామని, చిన్న చిన్న మైనర్ పనులు మిగిలిపోయాన్నారు. అదేవిధంగా పాతపల్లి గ్రామంలో 50 ఇండ్లకు నిధులు మంజూరుచేసి స్లాబ్ వరకు పూర్తి చేశామన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరైన బిల్లులు చెల్లించక పోవడం వల్లే అసంపూర్తిగా ఉన్నా యన్నారు. ఈ విషయాన్ని కలెక్టర్‌కు అన్ని రిపోర్టులతో వివరించానని తెలిపారు. వెంటనే ప్రభుత్వం స్పందించి నియోజకవర్గ వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న బిల్లులు మంజూరు చేసి అసంపూర్తిగా ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

యువత స్వయం ఉపాధితో ఎదగాలి

యువత తమ నైపుణ్యంతో స్వయం ఉపాధితో ఎదగాలని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. బుధవారం పెబ్బేరులో బీఆర్ఎస్ మండలిఆర్ఎస్ అధ్యక్షుడు వనం రాములు కుమారుడు ప్రవీణ్ కుమార్ ఏర్పాటు చేసిన ఫర్టిలైజర్స్ షాప్‌నుయ ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత తమ నైపుణ్యంతో స్వయం ఉపాధి పొందుతూ ఇతరులకు ఉద్యోగావకాశాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయి, వైస్ చైర్మన్ కర్రె స్వామి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు దిలీప్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్స్ ఎల్లారెడ్డి, నాయకులు గోవింద నాయుడు, విశ్వరూపం, రాజశేఖర్, ఈశ్వర్, మేకల సత్య రెడ్డి, వీరస్వామి, మధు, మొగులయ్య, వెంకటన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడికి పరామర్శ..

పెబ్బేరు పట్టణానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు నాగశేషి కిడ్నీ సంబంధ వ్యాధితో బాధపడు తున్న విషయం తెలుసుకున్న నిరంజన్ రెడ్డి ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు.మెరుగైన వైద్యం కోసం తన సహకారం ఉంటుందని అధైర్య పడొద్దని సూచించారు.

ఐకేపీ ఈవోల సమస్యలను పరిష్కరించాలి

- సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటయ్య



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు వెంకటయ్య

నవతెలంగాణ- పాన్‌గల్

ఐకేపీ ఈవోల సమస్యలను పరిష్కరించాలని ఐకేపీ ఈవోల సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాన్గల్ మండల కేంద్రంలో బుధవారం ఐకెపి ఈవోల విస్తృత సాయి సమావేశం రాజయ్య గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఐకెపి ఈవోల సమస్యల పరిష్కరించడంలో విఫలమైందన్నారు ఐకేపీ ఈవోలు 1995, 96 సంవత్సరం నుంచి విధులు నిర్వర్తిస్తున్నారన్నారు. 18 సంవత్సరాల నుంచి పనిచేస్తున్నా ప్రభుత్వం వారికి రూ. 5 వేలు మాత్రమే ఇస్తుందున్నారు. రూ.3వేలు సంఘాల నుంచి తీసుకోవాలని ప్రభుత్వం సూచించినా సంఘాల ద్వారా రావడం లేదన్నారు. చాలీచాలని జీతంతో ఐకెపి ఈవోలు తమ జీవనాన్ని కొనసాగిస్తున్నారన్నారు. మహిళ సంఘాన్ని బలపరచడానికి ఎంతో కృషి చేస్తున్న ఐకేపీ ఈవోలకు ప్రభుత్వం మిగతా ఉద్యోగులు మాదిరిగా రూ.26 వేల వేతనం చెల్లించడంతో పాటు రెగ్యూలర్ చేయాలని, ఇన్సూరెన్స్ కల్పించాలని ప్రభుత్వం నుంచి వచ్చే 26 రకాల బెన్ఫిట్‌లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం ఐకేపీఈఓలు ఉద్యమించాలన్నారు.

మండల కమిటీ ఎంపిక

35 మందితో ఐకెపి ఈవోల మండల కమిటీని ఎన్నుకున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటయ్య తెలిపారు. మండల అధ్యక్షుడిగా ఏ.బాలరాజు, కార్యదర్శిగా ఎం.బాలరాజు, కోశాధికారిగా అనిత రాజయ్య గౌడ్ సాయి, కార్యదర్శిగా భాగ్యమ్మ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శేషయ్యతో కార్యవర్గాన్ని ఎన్నుకునట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎం.బాలరాజు, బి .బాలరాజు, రాజా గౌడ్, శేషయ్య, భాగ్యమ్మ, అనిత తదితరులు పాల్గొన్నారు.



పాన్‌గల్ ఎంపీడీవోగా గోవిందురావు



నవతెలంగాణ- పాన్‌గల్

పాన్‌గల్ మండల పరిషత్ అధికారిగా బుధవారం గోవిందరావు బాధ్యతుల స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండల ప్రజలు, గ్రామ ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖ అధికారులతో సహకారంతో మండల అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను అర్హులకు అందేలా చూస్తానన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ రఘు రాములు తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీలో చంద్రఘడ్ కోట ప్రస్తావనపై హర్షం

- సీఎం, ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం



సీఎం, ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ -అమరచింత

అసెంబ్లీలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి జూరాల ప్రాజెక్టు, చంద్రఘడ్ కోటను పర్యాటక కేంద్రాలుగా గుర్తించాలని కోరుతూ ప్రస్తావించడంపై పట్ల టీపీసీసీ అధికార ప్రతినిధి, కల్లుగీత సెల్ రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన అమరచింత మండల పరిధిలోని చంద్రఘడ్ కోట, జూరాల ప్రాజెక్టులను కాంగ్రెస్ నాయకు లు సందర్శించారు. చంద్రఘడ్ కోటపైన ఉన్న రామలింగేశ్వర స్వామి ఆలయంలో కేశం నాగరాజు గౌడ్ ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి చిత్రపటానికి కేశం నాగరాజు గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆయుబ్ ఖాన్, మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కేశం నాగరాజు గౌడ్ మాట్లాడుతూ గత పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జూరాల ప్రాజెక్టు, చంద్రఘడ్ కోటల అభివృద్ధికి ఏమాత్రం కృషి చేయలేదని విమర్శించారు. చంద్రఘడ్, జూరాల ప్రాజెక్టులను పర్యాటక కేంద్రాలుగా గుర్తింపు చేస్తామని హామీలు ఇచ్చిన వాటిని విస్మరించారని ఆయన ధ్వజమెత్తారు. ప్రత్యేకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉమ్మడి జిల్లా లోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయుటకు కంకణం కట్టుకున్నారని ఆయన తెలిపారు. జూరాల ప్రాజెక్టు, చంద్ర ఘడ్ లను పర్యాటక కేంద్రాలుగా గుర్తించుటకు ప్రభుత్వం కృషి చేయుచున్నదని తెలిపారు. అందులో భాగంగానే ప్రాజెక్టు ప్రధాన రహదారి బీటీ నిర్మాణానికి రెండున్నర కోట్ల తో నిర్మాణ పనులు చేపట్టిందన్నారు.

ఈ కార్య క్రమంలో చంద్రఘడ్ సింగి ల్ విండో డైరెక్టర్ తమ్మిరెడ్డి, కాం గ్రెస్ నాయకులు పోసి రి గారి విష్ణు, హనుమంతు నాయక్, ప్రభాకర్, శివా రెడ్డి, రాజు, వెంకట్ రెడ్డి, నరేష్, వంశి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు చూపాలి

• మండల నోడల్ అధికారి శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-తెలకపల్లి

నేషనల్ అచీవ్మెంట్ సర్వేలో విద్యార్థులందరూ ఉత్తమ ప్రతిభ చూపాలని మండల నోడల్ అధికారి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని కార్వంగ, తెల్కపల్లి, గౌరెడ్డిపల్లి పాఠశాలల సముదాయ సమావేశాలు మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులందరూ విద్యార్థులకు మంచిగా బోధించి ఉత్తమ ఫలితాలు తీసుకురావడానికి కృషి చేయాలని సూచించారు. అనంతరం రిసోర్స్ పర్సన్‌లు మాట్లాడుతూ నేషనల్ అచీవ్మెంట్ సర్వేకు సంబంధించి ఉపాధ్యాయులకు పలు సూచనలు, సలహాలను అందించారు. త్వరలో నిర్వహించే న్యాస్ పరీక్షకు విద్యార్థులను సంసిద్ధం చేయాలని సూచించారు. సమావేశంలో పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు చల్మా రెడ్డి, శ్రీనివాసులు, సుధాకర్ రెడ్డి, రిసోర్స్ పర్సన్లు కావ్య, మల్లేష్, మణికంఠ, జైపాల్, ఉపాధ్యాయులు, మండల విద్యా వనరుల కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

5లోగా రైతు బీమాకు దరఖాస్తు చేసుకోండి

• మండల వ్యవసాయ అధికారి సాయి రమేష్

నవతెలంగాణ-తాడూరు

రైతులు ఆగస్టు 5 లోపు రైతు బీమా చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సాయి రమేష్ బుధవారం బలం తాడూరు మండల పరిధిలోని బలాన్‌పల్లి బీమా పథకం దరఖాస్తు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొత్తగా వచ్చిన పట్టాదారు పాస్బుక్కులు ఉన్న రైతులు 18 నుంచి 59ఏళ్లలోపు రైతులు ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డ్, పట్టాదారు పాస్‌బుక్ జిరాక్స్, దరఖాస్తు ఫారం నింపి తప్పనిసరిగా ఆగస్టు 5 లోపల వ్యవసాయ విస్తీర్ణ అధికారికి రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి దీపక్ , రైతులు యాదగిరి, జానకిరామ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సిరాజ్, తిరుపతి రెడ్డి, మనోహర్ రెడ్డి, యద్దిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్ఓకు సన్మానం



నవతెలంగాణ-ఉప్పునుంతల

మండల తహసిల్దార్ కార్యాలయ నూతన ఎంఆర్ఓ సునీతను మండల అధ్యక్షులు కొత్త రవీందర్‌రావు, అచ్చంపేట తాలూకా పాలసీతల కమిటీ చైర్మన్ కట్ట గోపాల్ రెడ్డి, తిప్పాపూర్ గ్రామ బీఆర్ఎస్ నాయకులు సవేందర్ సింగ్ శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని అందరిని పక్షపాతధోరణి లేకుండా రైతుల భూమి సమస్యలు పరిష్కరించాలని కోరారు.

'ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ అనేది తప్పనిసరి'



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ అనేది తప్పనిసరి అని గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ మెరుగు రాజు అన్నారు. మండల పరిధి లోని పెద్దకర్పాముల గ్రామంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీగా పనిచేస్తున్న లక్ష్మణ్‌కు బదిలీ కావడంతో మంగళవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్‌ను శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ మాజీ ఎంపీటీసీ ఆంజనేయులు, గ్రామ ఉప సర్పంచ్ ఎల్లయ్య, జలాల శివుడు, గండు వెంకటయ్య ఏపీవో మంజుల, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఉపాధిపై ఉచిత శిక్షణ



నవతెలంగాణ-అచ్చంపేట

నిరుద్యోగులకు ఉపాధిపై 3 నెలలు ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరు గుతుందని గ్రామీణ ప్రాంత యువకులు సద్వినియోగం చేసుకోవాలని ప్రధానమంత్రి కౌశల్ కేంద్రం మేనేజర్ కల్పన అన్నారు. బుధవారం నవ తెలంగాణతో ఆమె మాట్లాడారు. పట్టణంలోని అంగిరేకుల సేకరయ్య ఫంక్షన్ హాల్ దగ్గర ప్రధాన రహదారిపై ప్రధానమంత్రి కౌశల్ శిక్షణ కేంద్రం నిర్వహిస్తున్నారు. ఇంటర్, డిగ్రీ, ఐటిఐ, డిప్లమా, టెన్త్ చదివిన యువకులు అడ్మిషన్ పొందొచ్చన్నా రు. నాలుగేళ్లలలో 1500 మంది నిరుద్యోగులు వివిధ రంగాలలో ఉచితంగా శిక్షణ పొందారని, వారిలో 20 మంది పైగా డేటా ఎంట్రీ ఆపరేటర్లుగా, సోలార్ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. ప్రస్తుతం ఎంబ్రాయిడింగ్ లో 50మంది బాలికలు, కంప్యూటర్ కోర్సులలో 70మంది విద్యార్థులు శిక్షణ పొందుతున్నారు. అనుభవజ్ఞులైన వారితో మూడు నెలల ఉచిత శిక్షణ ఉంటుం ది. శిక్షణ పూర్తి చేసిన వారికి స్కాలర్షిప్ సౌకర్యం ఉంటుందన్నారు. శిక్షణతో పాటు ఇంగ్లీష్ కంప్యూటర్ పీజీడీసీఏ, లైఫ్ స్కిల్స్ పర్సనాలిటీ డెవలప్‌మెంట్‌పై శిక్షణ ఇస్తామన్నారు. శిక్షణ పూర్తయిన వారికి సర్టిఫికెట్‌తో పాటు, 100శాతం ఆయా కంపెనీలతో చర్చించి ఉద్యోగాలు కల్పిస్తామని తెలిపారు. అడ్మిషన్ పొందటానికి కావాల్సిన అర్హతలు 18 నుంచి 37 ఏళ్ల వయసు కలిగిన యువతీ, యువకులు విద్యారత సర్టిఫికెట్ జిరాక్స్, బ్యాంకు ఎకౌంటు జిరాక్స్, ఆధార్ కార్డు, 2 పాస్ ఫోటో సైజ్ ఫోటోలు, కులధృవీకరణ పత్రం ఇవ్వాలన్నారు. నవంబర్ నుంచి నూతన బ్యాచ్‌లు ప్రారంభమవుతాయని వివిధ గ్రామాలలో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఆసక్తిగల వారు మరిన్ని వివరాలకు ప్రధానమంత్రి కౌశల్ కేంద్రం మేనేజర్ కల్పన ఫోన్ నెం.8367605835 సంప్రదించాలన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలలో.. సంతాన పరిమితి ఆంక్షను ఎత్తివేయాలి

• జాతీయ బీసీ సంక్షేమ సంఘం

ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు కాళ్ళ నిరంజన్



నవతెలంగాణ-కందనూలు

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్న సమయంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులకు సంతాన పరిమి తి ఆంక్షను విధించారు. దీనివలన ఎంతో మంది మేధావులు. క్రియాశీలక రాజకీయ నాయకులు అవకాశం కోల్పోయి వారు ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10ఏళ్ళ దాటుంది. త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికల యందు ఈ ఆంక్షను ఎత్తివేసి అభ్యర్థులకు అవకాశం కల్పించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు కాళ్ళ నిరంజన్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెం ట్ కుంభం మల్లేష్ గౌడ్, ఉపాధ్యక్షులు సుధాకర్ గౌడ్, నిరంజన్ యాదవ్, కొత్త శ్రీనివాసులు పాల్గొన్నారు.

రెండో విడత రుణమాఫీ పట్ల హర్షం



నవతెలంగాణ-తిమ్మాజిపేట

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రెండో విడత రుణమాఫీలో భాగంగా ఒక లక్ష 50 వేల వరకు మాఫీ చేసిన సందర్భంగా తెలంగాణ వ్యాప్తంగా రైతులు ఎంతో ఆనందంగా ఉన్నారని కాంగ్రెస్ సీనియర్ నాయకులు నేరాలపల్లి మనోహర్ హర్షం వ్యక్తం చేశారు. బుధవారం నవతెలంగాణతో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులందరూ ఎంతో సంతోషంగా ఉన్నారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. గతంలో మాట ఇచ్చిన విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రైతులకు మొన్న లక్ష రూపాయల రుణమాఫీ ఇప్పుడు లక్షన్నర రుణమాఫీ చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు.

అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు : ఏఐటీయూసీ



నవతెలంగాణ-తాడూర్

అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ అన్నారు. ఏఐటీయూసీ రాష్ట్ర పిలుపులో భాగంగా ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికై ఛలో ఇందిరా పార్క్ లో నిర్వహించే ధర్నాకు బయలు దేరకుండా ముందస్తు అరెస్టులు చేయడం తగదన్నారు. బుధవారం అరెస్టు చేసి ఉద్యమానికి వెళ్లకుండా చేయడం అన్యాయమన్నారు. ఆటో కార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డాయని, ఆటోలు నడవక చాలీచాలని జీవితం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారి సమస్య పరిష్కారానికి ఇందిరా పార్కులో నిర్వహించే ధర్నాకు వెళ్లకుండా చేయడం అన్యాయమన్నారు. అరెస్టు చేసిన వారిలో ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక జిల్లా ఉపాధ్యక్షులు ఎంపోతుల చిన్న కురుమయ్య, మేస్త్రి, బీజేపీ గ్రామ శాఖ నాయకులు సత్యం గౌడ్, తదితరులు ఉన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయం : ఎస్సై



నవతెలంగాణ -కల్వకుర్తి టౌన్

మండలంలోని కురిమిద్ద గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని స్థానిక ఎస్సై మాధవరెడ్డి అన్నారు. మాజీ సర్పంచ్ లాలుకోట దామోదర్ గౌడ్, పుట్ట శేఖర్ ముదిరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు బుధవారం ఎస్సై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామం లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల ఏదైనా సంఘటన జరిగితే వెంటనే తెలిసిపోతుందన్నారు. కొత్త వ్యక్తులు ఎవరైనా గ్రామంలో సంచరించిన తెలుసుకోవడానికి ఆస్కారం ఉంటుందని చెప్పారు. సీసీ కెమెరాల వల్ల నేరాల సంఖ్య తగ్గే అవకాశం ఉంటుందన్నారు. ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన మాజీ సర్పంచులను ఆయన అభినందించారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా గ్రామస్తులు ప్రయత్నించాలని ఎస్సై సూచించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు జంగయ్య, కృష్ణయ్య, ఖదీర్, భాస్కర్, రాజశేఖర్, చంద్రయ్య, జంగయ్య, కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

సమస్యలను పరిష్కరించాలి : సీపీఐ(ఎం)







నవతెలంగాణ-ఉప్పునుంతల

ప్రజా సమస్యల అధ్యయనంలో భాగంగా బుధవారం మండలంలోని లక్ష్మాపూర్, దాసర్లపల్లి గ్రామాల్లో సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో గ్రామాలలోని ఎస్సీ సమస్యలపై జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్.దేశ్యా నాయక్, మండల కార్యదర్శి చింతల నాగరాజులు అధ్యయనం నిర్వహించారు. ఎస్సీ కాలనీల్లో పాత బావి, చెన్నయ్య బావి, గుంతలను పరిశీలించారు. బావి చుట్టుపక్కల నుండి ఇళ్లలోకి తేళ్ల, పాములు వస్తున్నాయని పరిసర ప్రాంత ప్రజలు భయాందోళనకు గురైతునట్లు ప్రజల నుండి పలు సమస్యలను స్వీకరించారు. వెంటనే మట్టితో నిరుపయోగంగా ఉన్న బావిని పూడ్చాలని పంచాయతీ కార్యదర్శి నర్సింహకు వినతిపత్రం అందజేశారు. అదేవిదంగా ఇనాం భూములకు పట్టాలివ్వాలని కోరారు. దాసర్లపల్లిలోని దళితుల ఇనాం భూములకు బాట లేదని తెలిసి అక్కడకు వెళ్లి పరిశీలించారు. దళితుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు పానుగంటి శ్రీరాములు, కేసమొల్ల సైదులు, గ్రామ నాయకులు చిన్న రవి, పెర్మలా, పరుశరాములు, ప్రజలు పాల్గొన్నారు.

కల్వకుర్తి : మున్సిపాలిటీ పరిధిలోని వడ్డెర బస్తీలో నెలకొన్న సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు బాల్ రెడ్డి డిమాండ్ చేశారు . పార్టీ జిల్లా నాయకులు అంజనేయులు, కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పరిషరాములుతో కలిసి వడ్డెర బస్తి, ఎన్జీవోస్ కాలనీలలో బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో తిరిగి స్థానికులతో మాట్లాడి వివరాలు సేకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వడ్డెర బస్తీలో నివసించే ప్రజల కు కనీస సౌకర్యాలు కల్పించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని కోరారు. ఎన్జీవోస్ కాలనీలో నివసిస్తున్న ప్రజలకు సైతం రోడ్ల సౌకర్యం సక్రమంగా లేదని సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

కందనూలు : పేరుకు మాత్రమే మున్సిపల్ వార్డులలో వార్డు అధికారులుగా గ్రామాలలో స్పెషల్ ఆఫీసర్లుగా అధికారులు ఉన్నారని ఏ ఒక్క గ్రామాన్ని, వార్డును అధికారులు పర్యటించడం లేదని కనీస సమస్యలు కూడా పరిష్కరించడం లేదని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి జి.అశోక్ అన్నారు. బుధవారం సీపీఐ (ఎం) బృందం దేసిటిక్యాల, మల్కాపూర్ గ్రామాలలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు ఆంజనేయులు, నాగరాజు, రవి, రమేష్, రాజు, వినోద్ పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌ను సవరించి..

వ్యవసాయ రంగానికి అధిక నిధులు కేటాయించాలి

• సంయుక్త కిసాన్ మోర్చా

రాష్ట్ర నాయకులు వార్ల వెంకటయ్య

నవతెలంగాణ-కందనూలు

కేంద్ర బడ్జెట్‌ను సవరించి వ్యవసాయ రంగానికి అధిక నిధులు కేటాయించాలని సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు వార్ల వెంకటయ్య జిల్లా కన్వీనర్ ఎం.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి అధిక నిధులు కేటాయించాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం అంబేద్కర్ చౌక్ దగ్గర కేంద్ర బడ్జెట్ ప్రతుల్ని తగలబెట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వ్యవసాయ రంగానికి భారతదేశ రైతాంగానికి భారంగా ఉందని తక్షణమే బడ్జెట్‌ను సవరించి వ్యవసాయ రంగానికి అధిక నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బడ్జెట్‌లో మద్దతు ధరల చట్టం గురించి మాట్లాడ లేదని, దేశంలోని రైతాంగానికి ఉన్న వ్యవసాయ రుణాలను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో రైతాంగానికి మద్దతు ధరల కోసం స్వామినాథన్ సూచించిన సిఫారసులు అమలు చేయకుండా ఆయనకు భారతరత్న ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. స్వామినాథన్ సిఫారసుల్ని అమలు చేయాలని, అప్పుడే ఆయనకు నిజమైన గౌరవం ఇచ్చినట్లు అవుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల మద్దతు ధరలు స్వామినాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారంగా నిర్ణయించామని తప్పుడు ప్రచారం చేస్తున్నారని, వాస్తవంగా మద్దతు ధరలు నిర్ణయం శాస్త్రీయంగా లేవని రైతులు పండించిన పంటలకు పెట్టుబడిని 50శాతం కలిపి మద్దతు ధరలు నిర్ణయించాలని డిమాండ్ చేశారు. కేరళ మాదిరిగా దేశవ్యాప్తంగా రైతు రుణ విమోచన కమిషన్ చట్టం చేసి పార్లమెంటులో ఆమోదించాలని, మద్దతు ధరల చట్టం కూడా పార్లమెంటులో చట్టం చేయాలన్నారు. భారతదేశంలో రైతులు పండించే పంటలను నేరుగా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని మద్దతు ధరలు అమలు చేయకపోవడం వలన దేశవ్యాప్తంగా రైతాంగం లక్షల కోట్ల రూపాయలు నష్టపోతున్నారని ఆయన విమర్శించారు. వెంటనే బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించాలన్నారు. వానకాలం సీజన్‌లో మాఫీ అయిన రైతులందరికీ కొత్తగా పంట రుణాలు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారంగా అమలు చేసే విధంగా కలెక్టర్, అధికారులు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కో-కన్వీనర్ సి.బాల్ రెడ్డి, కృష్ణాజి, జిల్లా కమిటీ సభ్యులు ఎం.రమేష్, వి.వెంకటేష్, బాలరాజు, జిల్లా నాయకులు సత్యనారా యణ, శివ, రాములు, గోపి, వెంకటస్వామి, క్రాంతి, లింగం, శివ, రైతు సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





షీ-టీంపై అవగాహన

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన షీ-టీం అవగాహనలో జిల్లా అడిషనల్ ఎస్పీ సిహెచ్.రామేశ్వర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల పట్ల అమ్మాయిలు అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి బెదిరింపులకు భయపడవద్దని, విద్యార్థినులకు సోషల్ మీడియా వాడకంపై, గర్ల్ చైల్డ్ ప్రొటెక్షన్‌పై, ఇంటర్నెట్ వాడుతున్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. విద్యార్థినులకు డైల్ 100 యొక్క ప్రాముఖ్యత, ఆపత్కాల సమయంలో ఉమెన్స్ సేఫ్టీ వింగ్ వారు రూపొందించిన టీ సేఫ్ ఎలా సహాయపడుతుందని తెలిపారు. ఏదైనా ఆపద వచ్చినప్పుడు పోలీసుని సంప్రదించవచ్చని షీ-టీం సేవలు ఎల్లప్పుడూ బాధితులకు అందుబాటులో ఉంటాయని ధైర్యం చెప్పారు. అనుకోనిది ఏదైనా జరిగిన ధైర్యంగా ఫిర్యాదు చేయవచ్చని, ఫిర్యాదు చేసిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. కార్యక్రమంలో షీ-టీం ఇన్‌ఛార్జి ఏఎస్ఐ టి.విజయలక్ష్మి షీ-టీం సభ్యులు వెంకటయ్య, వెంకట్ నాయక్ పాల్గొన్నారు.

రానున్న రోజుల్లో అధికారం మనదే

• మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి



నవతెలంగాణ-కొల్లాపూర్

రానున్న రోజుల్లో అధికారం మనదే. అధైర్య పడొద్దని కొల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే భీరం హర్షవర్ధన్ రెడ్డి బుధవారం కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన హాజరయ్యి మాట్లాడుతూ నియోజకవర్గంలో కాంగ్రెస్ చేస్తున్న మాయ మాటల రాజకీయంపై మండిపడ్డారు. నేటికి కూడా 6 గ్యారెంటీలలో ఒక్క గ్యారెంటీ కూడా పూర్తిస్థాయిలో అమలు కాలేదన్నారు. అలాగే అన్ని వార్డులలో కమిటీలు ఏర్పాటు చేస్తే పార్టీ బలపడుతుందన్నారు. కార్యకర్తలు ఎవరు అధైర్య పడొద్దని నియోజకవర్గంలో బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ అరెస్టులు అక్రమ నిందలు వంటివి జరుగుతున్నాయని, వీటికి త్వరలోనే బుద్ధి చెప్తామన్నారు. కార్యక్రమంలో కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రజలకు ఒరిగిందేమీ లేదు

• బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి

బైకాని శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-బిజినేపల్లి

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఏమీ ఒరగబెట్టింది లేదని టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బైకాని శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మాజీ మార్కెట్ చైర్మన్ గంగనముని కిరణ్ స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కాంగ్రెస్‌లోకి వెళ్లి మళ్లీ యూటర్న్‌గా బీఆర్ఎస్‌లోకి చేరడం హర్షించదగ్గ విషయమన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేల పనితీరు నచ్చక ఎమ్మెల్యేపై ఎన్నో ఇబ్బందులకు గురిచేయించి పార్టీలో చేర్పించుకున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాదన్నారు. ఇంకా ఇద్దరు ముగ్గురు ఎమ్మెల్యేలు త్వరలోనే బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకోనున్నట్లు తెలిపారు. రాబోయే రెండు, మూడు నెలల్లోనే తెలంగాణ రాష్ట్రంలో బై ఎలక్షన్ రాబోతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 2024 వరకే ముగిస్తుందన్నారు. గతంలో బీఆర్ఎస్ నుండి గెలుపొందిన ఎమ్మెల్యేలందరూ కాంగ్రెస్‌విడవక కాంగ్రెస్ ప్రభుత్వంలో కొనసాగాలని చూశారు. కానీ ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి పార్టీ మారిన ఎమ్మెల్యేలను రాళ్లతో కొట్టాలని పలుమార్లు సభలలో ప్రకటనలు చేశారు.ఇప్పుడు మాత్రం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అందరినీ కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నాడు. మరి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని దేనితో కొట్టాలో చెప్పగలరని సూటిగా ప్రశ్నించారు. కాంగ్రెస్ గెలిచినప్పటి నుంచి కాంట్రాక్టర్లు ఎక్కడ పనులు నిర్వహించిన కాంట్రాక్టర్ల నుంచి వారికి 10శాతం కమిషన్ ఇవ్వాలని బెదిరిస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క నోటిఫికేషన్ వేసిన దాఖలాలు లేదని ఎద్దేవా చేశారు .కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పెట్టి మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిందని ఆయన ధ్వజమెత్తారు. ఆయనతో పాటు మాజీ మార్కెట్ చైర్మన్ గంగనమోని కిరణ్, బీఆర్ఎస్ మండల నాయకులు గోవిందు, నాగరాజు, రాము నాయక్, బొల్లం శివ, జహంగీర్, సిద్దుల శివ ఉన్నారు.

రియల్ ఎస్టేట్ వ్యాపారి వేముల శ్రీనివాస్‌పై చర్య తీసుకోవాలని తహసీల్దార్‌కు ఫిర్యాదు



నవతెలంగాణ-బిజినేపల్లి

రియల్ ఎస్టేట్ వ్యాపారి వేముల శ్రీనివాస్‌పై చర్య తీసుకోవాలని మండల తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. బుధవారం మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా అనంతరం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న మాట్లాడుతూ బిజినపల్లి మండలం నంది వడ్డేమాన్ గ్రామంలో రియల్ ఎస్టేట్ వ్యాపారి వేముల శ్రీనివా స్ బలవంతంగా ప్రభుత్వ భూములను దళిత గిరిజన భూములను ఆక్రమించు కొని బెదిరిస్తున్నాడన్నారు. అధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం లేకుండా పోయిందన్నారు. వేముల శ్రీనివాస్ ప్రభుత్వ భూమిని ఆవులను కుంట సర్వే నెంబర్ 381లో 6 ఎకరాల పొలాన్ని ఆక్రమించుకొని కంచవేశాడన్నారు. కేఎల్ఐ కాల్వ సర్వే నెంబర్ 403, 404 రాష్ట్ర ప్రభుత్వం కేఎల్ఐ కాలువ కసరల దొడ్డి నుండి కుంట వరకు ఎకరా భూమిలో కాలువ తీశారని, ఈ కాలువను ఇరువైపులా ఖాళీ స్థలాన్ని వేముల శ్రీనివాస్ ఆక్రమించుకొని చుట్టుపక్కల గేటు పెట్టి కంచవేశాడన్నారు. ఇరిగేషన్ అధికారులకు వినతిపత్రం ఇచ్చిన ఎటువంటి చర్య తీసుకోలేదన్నారు. కాబట్టి వేముల శ్రీనివాస్‌పై చర్య తీసుకొని ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, మండల కేవీపీఎస్ ప్రధాన కార్యదర్శి సూర్యపాక హనుమంతు, వీరస్వామి, శేఖర్, చిన్నయ్య సుబ్బయ్య రాములు పాల్గొన్నారు.

తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియమించాలి

• ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు

నవతెలంగాణ-పెంట్లవెల్లి

తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియ మించాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు తరుణ్ డిమాండ్ చేశారు. బుధవా రం మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్లో పిల్లలకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలని నోటు పుస్తకాలు, పెన్నులు , దుప్పట్లు, మెనూ కలిగిన మీల్స్‌ను అం దించాలని డిమాండ్ చేశారు. అలాగే తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియమించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తక్షణమే విద్యార్థుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. లేని యెడల రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో రకాల ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు.

వన సంరక్షనే మన సంరక్షణ : ఎంపీడీఓ



నవతెలంగాణ-తెలకపల్లి

వన సంరక్షనే మన సంరక్షణ అని ఎంపీడీవో కృష్ణయ్య అన్నారు. బుధవారం మండలంలోని గౌరెడ్డిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వన మహోత్స వాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వారు పాల్గొని పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ జీవితం చెట్లతో ముడిపడి ఉందన్నారు. వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్‌రెడ్డి, గౌరెడ్డిపల్లి గ్రామ కార్యదర్శి అనిత, మాజీ సర్పంచ్ బాలగౌడ్, ఫీల్డ్ అసిస్టెంట్ రామస్వామి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి 2 రోజుల జైలు శిక్ష..

వెల్దండ : పోలీస్‌ల తనిఖీలలో గత నెల 26న మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన ఆమనగల్ మండలం ఖానాపూర్ గ్రామానికి చెందిన వరికుప్పల రాజుకు రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు ఎస్సై కురుమూర్తి బుధవారం తెలిపారు. వాహనాల తనిఖీలలో భాగంగా రాజుకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్ష చేయగా మద్యం సేవించి వాహనం నడుపుతున్నట్టు నిర్ధారణ కావడంతో కేసు నమోదు చేసి కల్వకుర్తి కోర్టుకు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. కల్వకుర్తి కోర్టులో కల్వకుర్తి ఐఎఫ్‌సీఎం కోర్టు న్యాయమూర్తి కావ్య నిందితునికి రెండు రోజుల జేడి శిక్ష విధిస్తున్నట్లు తీర్పు ఇచ్చినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

మండల వ్యవసాయాధికారితో రైతు రుణమాఫీపై ముఖాముఖి

రైతు రుణమాఫీపైన రైతులకు వివిధ సమస్య లు ఎదురైతున్నాయి. బ్యాంకులో రైతుల రుణమాఫీ పైన కొన్ని సందేశాలు-సమాధానాలు చెప్పాలని మండల వ్యవసాయ అధికారి సాయి రమేష్‌తో నవ తెలంగాణ ముఖాముఖి.



నవతెలంగాణ : లక్ష లేదా లక్షన్నర లోపే కొందరి రైతులకు రుణం ఉంది. కానీ ఇంకా మాఫీ కాలేదు ఎందుకు..?

వ్యవసాయ అధికారి : రుణమాఫీ కుటుంబ ప్రాతిపదికన వర్తిస్తుంది. రైతు కుటుంబానికి మొత్తం ప్రస్తుతం లక్షన్నర లోపు ఉంటే మాఫీ అవుతుంది.

నవతెలంగాణ : కొందరి రైతుల పేరు మీద ప్రస్తుతం లక్షన్నర లోపే వుంది. అయినా మాఫీ కాలేదు..? ఎందుకు..?

వ్యవసాయ అధికారి : మీకు రేషన్ కార్డు లేకుండవచ్చు. రేషన్ కార్డు లేని వారి వద్దకు త్వరలో అధికారులం వచ్చి గ్రామ పంచాయతీలో గ్రామ కమిటీ ద్వారా కుటుంబ నిర్ధారణ చేశాక రుణమాఫీ అవుతుంది. ఈ ప్రాసెస్ మొత్తం కొద్ది సమయం పడుతుంది. మీ గ్రామానికి వచ్చే ముందు ప్రతి ఒక్కరికి ఇన్ఫర్మేషన్ ఇస్తాం. ప్రస్తుతం రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు మాత్రమే మాఫీ అయింది. రేషన్ కార్డు లేని వారికి ఎంక్వైరీ అయాక మాఫీ అవుతుంది. అంతవరకు కాదు.

నవతెలంగాణ : రేషన్ కార్డు ఉండి ఇంట్లో అందరి పేరు మీద అన్ని బ్యాంకులలో కలిసి ప్రస్తుతం లక్షన్నర లోపే ఉంది. అయినా ఇంకా మాఫీ కాలేదు.

వ్యవసాయ అధికారి : లక్ష నుండి లక్షన్నర డబ్బులు ఈరోజు విడుదలయ్యాయి. కాబట్టి మీ లోన్ అకౌంట్‌లోకి జమ కావడానికి రెండు రోజుల సమయం పడుతుంది.

నవతెలంగాణ : రేషన్ కార్డు ఉంది. కుటుంబంలో అందరి పేరు మీద లక్షలోపే ఉంది. అయినా మాకు రుణమాఫీ కాలేదు.

వ్యవసాయ అధికారి : ఆధార్ అనుసంధానం సమస్య వల్ల కాలేకపోవచ్చు. మీ ఆధార్, మీ లోన్ అకౌంట్ స్టేట్‌మెంట్, పట్టాదారు పాసుబుక్ జిరాక్స్‌లతో రైతు వేదికను వెంటనే సంప్రదించాలి.

నవతెలంగాణ : 2018 కన్నా ముందు లోన్ తీసుకుంటే ప్రతి సంవత్సరం రెన్యువల్ చేస్తున్నాం. అయినా రుణమాఫీ కాలేదు ఎందుకు..?

వ్యవసాయ అధికారి : మీరు రుణ ఖాతా తెరచిన తేదీ అంటే డేటాఫ్ శాంక్షన్ పరిగణలోనికి తీసుకుంటారు. 2018 డిసెంబర్ 12వ తారీకు కంటే ముందు మీరు రుణం తీసుకుంటే మీకు రుణమాఫీ వర్తించదు.

నవతెలంగాణ : ఇంట్లో కుటుంబ పెద్ద ఉన్నాను. పిల్లలు సెపరేట్ అయ్యారు. రేషన్ కార్డు లేదు. వారికి లక్ష మాత్రమే లోన్ ఉంది. ఇంకా నాకు రుణమాఫీ కాలేదు ఎందుకు..?

వ్యవసాయ అధికారి : మీరు ఒక్కరే అని మీరు చెప్పితే సరిపోదు. త్వరలో అధికారులు అందరం గ్రామాలలోకి వస్తాం. ప్రభుత్వం ఏర్పాటు చేసిన గ్రామ కమిటీ కుటుంబ నిర్ధారణ చేస్తుంది. కుటుంబ నిర్ధారణ చేసిన తర్వాతనే మీకు రుణమాఫీ అవుతుంది.అప్పటివరకు మీకు లక్షలోపు రుణమున్న ఇప్పుడే రుణమాఫీ కాదు.

నవతెలంగాణ : మా కుటుంబంలో అందరి పేరు మీద మూడు లక్షల రుణం ఉంది. ఎంత రుణమాఫీ అవుతుందా..?

వ్యవసాయ అధికారి : కుటుంబానికి రెండు లక్షలు రుణమాఫీ అవుతుంది.

రైతులందరికీ రుణమాఫీ మీద ఎప్పటికప్పుడు మీ సంశయాలను నివృత్తి చేస్తాం. రైతులు ఆందోళన చెందకుండా ఉండాలని సదా మీ సేవలో మీ వ్యవసాయ శాఖ

- నవతెలంగాణ-తాడూర్

నవతెలంగాణ 4
సమగ్ర తెలుగు దినపత్రిక
నారాయణపేట-గద్వాల
గురువారం ఆగస్టు 01, 2024 www.navatelangana.com

జూరాలకు స్వల్పంగా తగ్గిన వరద ఉధృతి

- 39 గేట్లు ఎత్తివేత - కొనసగుతున్న విద్యుత్ ఉత్పత్తి



నవతెలంగాణ - ధరూరు

జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల పరిధిలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు వద్ద బుధవారం అధికారులు ఇచ్చిన సమాచారం మేరకు.. ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టులు ప్రాంతం నుంచి నారాయణపూర్ డాం నుంచి 2 లక్షల 85 వేల క్యూసెక్కుల నీరు జూరాలకు వచ్చి చేరుతోంది. జూరాలలో 39 గేట్లు ఎత్తి 2 లక్షల 56వేల 524 క్యూసెక్కులు నీరు శ్రీశైలం జలాశయంలోనికి వదులుతున్నారు. ఈ సందర్భంగా జూరాల ప్రాజెక్టులో నీటిమట్టం 317.680 నీటిమట్టం ఉండగా జూరాల జూరాల జన్కో జల విద్యుత్ కేంద్రం ద్వారా 5 యూనిట్లో 19 వేల 196 జల విద్యుత్ కేంద్రం ద్వారా దిగువకు వదులుతున్నారు. నెట్టెంపాడుకు 750 కోయిల సాగర్ 630 లెఫ్ట్ కెనాల్‌కు 820 రైట్ కెనాల్‌కు 652 ఫైనల్ కాలువకు 1000 క్యూసెక్కులనీర భీమా లిఫ్ట్ టు750 క్యూసెక్కుల నీరు వదులుతున్నారు. జూరాల ప్రాజెక్టు నుంచి మొత్తం మీద దిగువకు రెండు లక్షల 79 వేల 616 క్యూసెక్కుల నీటిని శ్రీశైలంలోకి వదులుతున్నట్లు పీజేపీ అధికారులు తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రాలను అందంగా తీర్చిదిద్దాలి : కలెక్టర్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

అంగన్‌వాడీ కేంద్రాలను అందంగా, అన్ని విధాలుగా తీర్చిదిద్దాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అన్నారు. బుధవారం గద్వాల మండలం శెట్టి ఆత్మకూరు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్వాడీ భవనంలో కొత్తగా వేసిన రంగులు, పెయింటింగ్ లను పిల్లల అభ్యాసన సామర్థ్యాన్ని పరిశీలించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలను తప్పని సరిగా ఉదయం 9:00 గంటల నుంచి సాయంత్రం 4:00 గంటల వరకు ఖచ్చితంగా నిర్వహి ంచాలని సూచించారు. పిల్లలందరికీ రెండు జతల యూని ఫామ్ బట్టలను వెంటనే అందజేయాలని సూచి ంచారు. మండలానికి ఒకటి చొప్పున మంచి అంగన్వాడీ భవనాన్ని ఎంపిక చేసి అట్టి భవనానికి కలరింగ్ తో పాటు ఆకర్షణీ యమైన పెయింటింగ్ పనులు చేపట్టి అందంగా తీర్చిదిద్దా లన్నారు. 3 సంవత్సరాల లోపు పిల్లలందరికీ బాలా మృతంతో పాటు మంచి పౌష్టికాహారం అందజేసి వారి ఎదుగుదలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచి ంచారు. అంగన్వాడీ కేంద్రంలో ఫ్యాన్లు , విద్యుత్ దీపాలతో పాటు దోమలు రాకుండా కిటికీలకు దోమతెరలు (జాలీలు) అమర్చాలన్నారు. సెంటర్ లో తాగు నీటితో పాటు మరు గుదొడ్డి నిర్మించేందుకు సంబంధిత ఇంజినీరింగ్ అధికా రులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారులు సుధారాణి, పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధి కారులు ఈ ఈ దామోదర్, డీఈ రాజేష్, ఏఈ బషీర్, ఎంపీ డీవో ఉమాదేవి, గ్రామకార్యదర్శి పాల్గొన్నారు.

పత్తి పంటల పరిశీలన..

నవతెలంగాణ - ధరూర్

మండలంలోని పెద్దపాడు గ్రామంలో పత్తిపంటను కలెక్టర్ సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు నష్టం కలగకుండా పత్తి విత్తనాల కంపెనీల ప్రతినిధులు ఎప్పటికప్పుడు రైతులకు సూచనలు, సలహాలు అందించాలని వ్యవసాయ అధికారులకు కలెక్టర్ సూచించారు. రైతులు పండించే పంటలను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో విక్రయించుకునే విధంగా అలాగే రైతుబంధు అందే విధంగా ఆన్ లైన్ ద్వారా పంట నమోదు పనులను చేపట్టాలని సూచించారు. రైతులు తమ పంట పొలాల్లో బాల కార్మికులను పెడితే చట్ట పరంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. పత్తి పంట రైతులకు లాభసాటిగా ఉందా లేదా అని కలెక్టర్ రైతును అడగగా, రైతు రాజు మాట్లా డుతూ పత్తి పంట ఆరు మాసాలకు చేతికి వస్తుందని, పత్తి పంట ప్రతి ఎకరాకు రెండు లక్షల చొప్పున ఆదాయం వస్తుందని, ప్రస్తుతం పంట బాగుందని రైతు తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ నాయక్, మండల వ్యవసాయ అధికారి శ్రీలత, వ్యవసాయ విస్తీర్ణ అధికారి స్వరూపలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



మల్దకల్ : రెండో విడుత రైతు రుణమాఫీ నిధులు విడుదల చేయడంపై మండలంలోని బిజ్జారం, దాసర్ పల్లి రైతులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాన్నికి క్షీరాభిషేకం చేశారు. మాజీ జెడ్పీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జీ సరిత తిరుపతయ్య ఆదేశాల మేరకు.. జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం దాసరిపల్లి గ్రామంలో బుధవారం సవారమ్మ అవ్వ గుడి వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు వై . శ్రీనివాస్ రెడ్డి, డీ సత్య రెడ్డి ఆధ్వర్యంలో దాసరిపల్లి గ్రామ రైతులతో కలిసి సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి స్వీట్లు పంచుకొని సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలో ఇచ్చిన మాట నిలబెట్టుకుందని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం10 సంవత్సరాల పరిపాలనలో రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు మొదటి విడతగా లక్ష రుణమాఫీ చేశారని, రెండో విడత రుణమాఫీ లక్ష యాభై వేలు ఈ నెల 30 తేదీన మాఫీ సీఎం చేశారని అన్నారు. మూడో విడత రుణమాఫీ ఆగస్టు 15 లోపు 2 లక్షల రుణ మాఫీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడి కాటి ఆశన్న, కొంకల గోకరన్న, శ్రీనివాస్ గౌడ్, అంజి, గోవిందు, వడ్డే గోపాల్, పెద్దింటి రాజ్ కుమార్, సంతోష్, బతలయ్య, నరసింహులు, నాగేశ్, సర్వేష్ సుంకన్న, అశోక్, రంగస్వామి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

బాలల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయాలి : ఎంపీడీఓ



నవ తెలంగాణ - గట్టు

బాలల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయాలని ఎంపీడీవో చెన్నయ్య పేర్కొన్నారు. బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఆధ్వర్యంలో బాలల హక్కుల పరిరక్షణ , బాలల కార్మిక వ్యవస్థ నిర్మూలన పై ఎంవీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులకు, ఎన్ఆర్ ఈజీఎస్ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లా డుతూ గట్టు మండలం అక్షరాస్యతలో వెనుకబాటుకు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించి గ్రామ పంచాయతీ స్థాయిలో బాల కార్మికుల నిర్మూలనపై తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ఇందులో భాగంగా ప్రస్తుతం సీడ్ పత్తి సీజన్ ప్రారంభం కావడంతో పాఠశాలల్లో విద్యార్థులు గైర్హాజర వుతున్నారన్నారు. వారి హాజరు శాతం పెంచడంలో గ్రామ పంచాయతీలో పంచాయతీ కార్యదర్శులు, ఎంజీ ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది ఉపాధ్యాయులు, విద్యా ర్థులు, వారి తల్లిదండ్రులతో మాట్లాడి చదువు పట్ల వారికి అవగాహన కల్పించి విద్యార్థుల హాజరు శాతం పెంచడంపై దృష్టి సారించాలని, దీనికి సహాయ , సహకారాలు పోలీస్ శాఖ వారి నుంచి కూడా ఉండాలని కోరారు. ఎంవీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు పాఠశాలల్లో విద్యా వాలంటీర్లను ఏర్పాటు చేసి తమ వంతుగా గట్టు మండల విద్యాభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గట్టు ఎస్ఐ మల్లేష్, ఎంపీఓ మహేష్, ఏపీఓ స్వామి, ఎంవి ఫౌండేషన్ కోఆర్డినేటర్లు సాయి కుమార్, సదానంద ఆచారి, పంచాయతీ కార్యదర్శులు మరియు ఎంజీఎస్ఆర్ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలు అమలు చేయాలి

- సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి సలీం



నవ తెలంగాణ - ఊట్కూర్

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాల అమలుకై ఆగస్టు 1న తహసీల్దార్, 8న కలెక్టర్ కార్యాలయాలు, 21 న చలో అసెంబ్లీని జయప్రదం చేయాలని సీపీఐ(ఎంఎల్)మాస్ లైన్ మక్తల్ డివిజన్ కార్యదర్శి సలీం పిలుపునిచ్చారు. బుధవారం మండలం బిజ్వార్ గ్రామంలోని పార్టీ కార్యాలయంలో డివిజన్ నాయకులు ఈశ్వర్ అధ్యక్షతన సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ కమిటీ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ మక్తల్ డివిజన్ కార్యదర్శి సలీం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు కొత్త రేషన్ కార్డులు, కొత్త పెన్షన్లు, ఇల్లు, ఇళ్ల స్థలాలు, రైతు భరోసా, ధరణి సమస్యల అమలుకై ఆగస్టు 1న తహసీల్దార్ కార్యాలయాల వద్ద, 8న కలెక్టర్ కార్యాలయం వద్ద, 21న అసెంబ్లీ ప్రోగ్రంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనే జయప్రదం చేయాలని కోరారు. రేషన్ కార్డులు, కొత్త పెన్షన్లు, ఇల్లు,ఇళ్ల స్థలాలు తదితర అనేక సమస్యలు పరిష్కారం కోసం పేద ప్రజలు సంవత్సరాల తరబడి ఎదురుచూస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎన్నో వాగ్దానాలు చేసిందని, ఆరు గ్యారంటీలు, ఇంకా ఎన్నో హామీలు మేనిఫెస్టోలో ఇచ్చిందని, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఎనిమిది నెలలు పూర్తి కావస్తుందని, ఇచ్చిన వాగ్దానాల అమలులో తాత్సారం కన్పిస్తుందని అన్నారు. రైతాంగ రుణాలను రద్దు చేయాలని, కొత్త రుణాలు ఇవ్వాలని, పంటల బీమా పథకం జులై, ఆగస్టు నెలలోనే అమలు చేయాలని, వాస్తవ సాగుదారులందరికీ రైతు భరోసా అందాలని, 20 ఎకరాల లోపు ఉన్న వారిని ఎంపిక చేసి పది ఎకరాల వరకు రైతు భరోసా అందించాలని ఆయన డిమాండ్ చేశారు. కౌలు రైతుల గుర్తింపునకు నిర్దిష్ట చర్యలు చేపట్టాలని, ధరణి సమస్యల వెంటనే పరిష్కరించాలన్నారు, వ్యవసాయ కార్మికులకు ప్రకటించిన 12000 రూపాయల జీవన భృతిని వెంటనే అమలు చేయాలని, జీవితానికి వేయానికి అనుగుణంగా పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులకు,ఇతర అసంఘటిత కాంట్రాక్టు కార్మికులకు సెలవులతో కూడిన కనీస వేతనాలను అమలు చేయాలని, స్కాలర్షిప్స్ ను, ఫీజు రియంబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ బకాయిలను వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు, నిరుద్యోగ ఖాళీలపై శ్వేత పత్రం ప్రకటించి, జాబు కాలండర్ విడుదల చేయాలని, పో డు సాగుదారులందరికి పట్టాలను సాగు హక్కులను కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ మక్తల్ డివిజన్ నాయకులు యస్ కిరణ్, భగవంతు, వెంకట్ రెడ్డి, రామాంజనేయులు, కృష్ణయ్య భాస్కర్, వై రాజు తదితరులు పాల్గొన్నారు.

పండ్ల తోటల పెంపకానికి దరఖాస్తు చేసుకోండి : ఎంపీడీఓ

ఊట్కూర్ : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఆసక్తి కలిగి ఉన్న చిన్న, సన్నకారు రైతుల పండ్ల తోటల పెంపకానికి దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీడీవో ధనుంజయ గౌడ్ పేర్కొన్నారు. బుధవారం ఎంపీడీవో చాంబర్‌లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ రైతులు మామిడి, బత్తాయి, జామ,నిమ్మ, కొబ్బరి, మునగ, ఈత వంటి తోటలు పెట్టేందుకు అవకాశం ఉందన్నారు. రైతులకు బోర్ గాని, బావి ద్వారా గాని నీటి వసతి తప్పనిసరిగా ఉండాలని సూచించారు. మామిడి, బత్తాయి, జామ, నిమ్మలకు మూడు సంవత్సరాల వరకు, కొబ్బరి, ఈత , డ్రాగన్ ఫ్రూట్ రెండు సంవత్సరాల వరకు, మునగ ఒక సంవత్సరం మెయింటెనెన్స్ ఉంటుందని వివరించారు.

ఆసక్తి కలిగి ఉన్న చిన్న, సన్న కారు రైతులు మండలంలోని 23 గ్రామపంచాయతీలలో కార్యదర్శులను, సాంకేతిక సహాయకులను సంప్రదించాలని ఆయన ఆసక్తి గల రైతులకు సూచించారు .

డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పంపిణీ చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

అర్హులైన ప్రతి లబ్ధిదారునికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పంపిణీ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని మొదటి వార్డు నుంచి డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల సర్వే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిరుపేదలకు పక్క ఇల్లు అందించాలని ఉద్దేశంతో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కేవలం కేటాయింపులతోనే సరి పుచ్చారని , వారికి పంపిణీ చేయకుండా ఎందుకు ఆలస్యం చేస్తున్నారని ప్రశ్నించారు. ఇల్లు లేని పేదలు , వితంతువులు, వికలాంగులు , వృద్ధులు, అద్దె నివాసాలు, శిధిలావస్థలో ఉన్న ఇళ్లలో జీవనం కొనసాగిస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు. సరైన సమయంలో లబ్ధిదారులకు ఇళ్లను కేటాయిం చకపోవడంతో విలువైన ప్రజాధనం, సమయం వృథా అవుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం రెండు పడకల గదులను ఉత్సవ విగ్రహాలుగా మార్చారని, దీంతో ఎవరికి మేలు జరుగుతున్నదని అన్నారు. ఇప్పటికే కొన్ని చోట్ల డబుల్ బెడ్ రూమ్ ఇల్లు పూర్తిగా శిథిలావస్థకు చేరాయని , మరి కొన్ని చోట్ల కిటికీలు తలుపులను ధ్వంసమయ్యాయని వాపోయారు. ఇంకా నిర్లక్ష్యం చేస్తే, మరింత శిథిలావస్థకు చేరి లబ్ధిదారులకు అందజేసిన ఇంటి మరమ్మతులకే పెద్ద మొత్తంలో ఖర్చయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. దీంతో ఏటువంటి ప్రయోజనం ఉండదని, జిల్లా అధికార యంత్రాంగం , స్థానిక ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి అర్హులైన లబ్ధి దారులకు వెంటనే డబల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో లబ్ధిదారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి చలో కలెక్టర్ కార్యక్రమానికి పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆది , మహేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

బీసీ డిక్లరేషన్‌ను అమలు పర్చాలి

- 42శాతం రిజర్వేషన్లు పెంచి స్థానిక ఎన్నికలను నిర్వహించాలి
- నడిగడ్డ హక్కుల పోరాట సమితి

జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

బీసీ డిక్లరేషన్‌ను అమలు పర్చాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కులగణన చేపట్టి బీసీలకు స్థానిక ఎన్నికలలో 42 శాతానికి రిజర్వేషన్ పెంచి ఆరు నెలల లోపు అమలు చేస్తామని రాహుల్ గాంధీ కామారెడ్డిలో ప్రకటించారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 7 నెలలు గడుస్తున్నా ఈ విషయమై ముందడుగు పడటం లేదని , కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీలపై చిత్తశుద్ధి ఉంటే బీసీ కమీషన్ నివేదిక ఆధారంగా 42 శాతానికి బీసీలకు రిజర్వేషన్ పెంచిన తర్వాతనే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని అన్నారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బీసీలపై చిత్తశుద్ధి ఉంటే అలాగే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై విలువ ఉంటే ఇచ్చిన హామీ ప్రకారం కులగణన జరిపి స్థానిక ఎన్నికలలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ పెంచినట్లయితేనే మీ మీద నమ్మకం ఉంటుందని, లేని పక్షంలో బీసీలపై మీకున్న ఉన్న కపట ప్రేమను ఇట్టే అర్థమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా నాయకులు వెంకట్రాములు మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు, గట్టు మండల అధ్యక్షుడు బలరాం నాయుడు, మల్దకల్ మండల నాయకులు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు తగదు : పీడీఎస్‌యూ



నవ తెలంగాణ - గట్టు

తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌ను సవరించి విద్యారంగానికి నిధులు పెంచాలని , తదితర డిమాండ్లతో ఛలో అసెంబ్లీ కార్యక్రమానికి పిలుపునిచ్చిన నేపథ్యంలో నాయకులను అక్రమ ంగా అరెస్టు చేయడం తగదని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి శివకుమార్, గట్టు మండలం అధ్యక్షుడు రామిరెడ్డి అన్నారు. బుధవారం నాయకుల అరెస్టును ఖండిస్తూ వారు మా ట్లాడుతూ బడ్జెట్ సవరించి విద్యారంగనికి 30శాతం నిధులు కేటాయి ంచాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబ ర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని, జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలని అన్నారు.ఉద్యోగుల ఖాళీలపై అసెంబ్లీలో స్పష్టమైన ప్రకటన చేయాలన్నారు. విద్యాశాఖకు ప్రత్యేకమైన మంత్రిని నియమించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని, కళాశాలలో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలని వివిధ డిమాండ్లతో ఛలో అసెంబ్లీ కార్యక్రమానికి పిలుపునిచ్చిన నేపథ్యంలో అక్రమ అరెస్టులను ఖండిచారు.

భౌతిక కాయానికి నివాళి



నవతెలంగాణ - గట్టు

మండలంలోని బోయిలగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువ నాయకులు వాల్మీకి నాగరాజు పిన్ని గోవిందమ్మ అనారోగ్యంతో బుధవారం మృతి చెందింది. ఈవిషయం తెలుసుకున్న జోగులాంబ గద్వాల జిల్లా బీఆర్ఎస్ నాయకులు బాసు హనుమంతు నాయుడు వారి స్వగృహానికి చేరుకొని ఆమె భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బా ధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో బాసు గోపాల్, కొండాపురం ప్రహ్లాద్, పాగాకు. రాజు, లింగన్న, వీరేష్, నాగర జు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



విరివిగా మొక్కలు నాటాలి

- అడిషనల్ కలెక్టర్ నర్సింగరావు

నవతెలంగాణ - గట్టు

గ్రామ పరిధిలోని ఖాళీ ప్రదేశాలను గుర్తించి విరివిగా మొక్కలు నాటాలని ఇన్‌చార్జ్ అడిషనల్ కలెక్టర్ నర్సింగరావు ఆదేశించారు. మండలంలోని గంగమాన్ దొడ్డి, బస్వాపురం గ్రామాలను ఇన్‌చార్జ్ అడిషనల్ కలెక్టర్ నర్సింగరావు సందర్శించారు. ఆయా గ్రామాల్లో నర్సరీలు, వైకుంఠధామం, పల్లె ప్రకృతి వనం, డంపింగ్ యార్డులను పరిశీలించి పలు ఆదేశాలు ఇచ్చారు. అనంతరం గ్రామపంచాయతీ ఆఫీసులోని పలు రికార్డులను తనిఖీ చేశారు. రికార్డుల నిర్వహణ సూచనలు చేశారు. గ్రామాలు ప్రతి రోజు పారిశుద్ధ్యం నిర్వహణలో భాగంగా చిత్త సేకరణ, చెత్తను వేరు చేయడం ద్వారా గ్రామ పంచాయతీకి ఆదాయాన్ని చేకూర్చే విధంగా చర్యలు తీసు కోవాలన్నారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగాఈ కార్యక్రమంలో ఎంపీడీవో చెన్నయ్య, ఎంపీ ఓ మహేష్, ఏపీఓ స్వామి పంచా యతీ కార్యదర్శులు , టీఏలు తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలే బిడ్డకు శ్రేష్టం

- మహిళా, శిశు,దివ్యాంగుల,

వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి సుధారాణి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

తల్లిపాలే బిడ్డకు శ్రేష్టం అని మహిళా, శిశు,దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి సుధారాణి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రపంచ తల్లి పాల వారోత్సవాలు - 2024 కార్యక్రమంలో భాగంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు.. జిల్లా, మండల, గ్రామ స్తాయిలలో తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని , ప్రభుత్వ, ప్రైవేటు ప్రసూతి ఆసుపత్రులలో ప్రసవించే తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యతను వివరించాలని అన్నారు. ఆరోగ్య సదుపాయాలతో తల్లిపాలను ఇవ్వడంలో మద్దతు ఉన్న అంతరాలను తెలియజేయాలన్నారు. తల్లి పాలు బిడ్డ ఆరోగ్యానికి అమూల్యమైన సంపద అని, బిడ్డ మానసిక, శారీరక వికాసం కోసం తల్లి పాలు ఎంతో శ్రేష్ఠమని అన్నారు. తల్లి పాల ద్వారా బిడ్డకు మంచి పోషకాలు, రోగ నిరోధక శక్తి లభిస్తుందని పేర్కొన్నారు. ఈ విషయాలను ప్రతి తల్లి, కుటుంబ సభ్యులకు తెలియజేసేందుకు ప్రత్యేక కార్యాక్రమాలు ప్రతి సంవత్సరం ఆగస్ట్ 1నుంచి 7 వరకు జరిగే ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు అంగన్వాడీ కేంద్రాలలో రోజువారీ కార్యక్రమాలుగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఒకటో తేది గ్రామ/వార్డు స్థాయిలో వీహెచ్ఎస్ఎన్డీ కార్యక్రమాలు నిర్వహించడం, 6 నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వడంపై అవగాహన కల్పించడం, 2 వ తేదీన 6 నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వడంపై అవగాహన, 3న గ్రామ/వార్డు స్థాయిలో'అన్నప్రాసన' (అనుబంధ పోషకాహారం) కార్యక్రమం.5వ తేది 0-24 నెలల వయస్సు పిల్లల గృహ సందర్శనలు, తల్లిపాలు ఇవ్వడం, పోషకాహారాల ప్రాముఖ్యత. 6న ఆరె నెలల లోపు పిల్లలు ఉన్న గృహాల సందర్శనలు, తల్లిపాలు ఇవ్వడం, పద్ధతులు, హ్యాండ్ వాష్ డెమోనిస్ట్రేషన్. 7న గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో స్వయం సహాయక బృందాలతో సమావేశాలను ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా, గ్రామ, వార్డ్, మండలం ,జిల్లా స్థాయిలో తల్లి పాల వాడకంపై అవగాహన కార్యక్రమాలు, హెల్త్ క్యాంపులు, పోస్టర్, ఫ్లకార్డులు ద్వారా ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ప్రజలు పాల్గొని తల్లిపాల ప్రాముఖ్యతను తెలుసుకొని, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు.

దుస్తుల తయారీ సెంటర్ పరిశీలన



ఊట్కూర్ : మండలం కేంద్రమైన ఊట్కూర్ లోని వెలుగు కార్యాల యంలో అంగన్వాడి సెంటర్ లోని పిల్లలకు తయారయ్యే దుస్తుల కటింగ్ తయారీ సెంటర్ ను బుధవారం జిల్లా అదనపు డీఆర్డీఏ అంజయ్య తనిఖీ చేశారు. అనంతరం ఆయన నవ తెలంగాణతో మాట్లాడుతూ గతంలో మహిళా సమాఖ్య సభ్యులు స్కూల్ యూనిఫామ్ చక్కగా తయారు చేయడంతో వాటిని దృష్టిలో ఉంచుకొని నారాయణ పేట జిల్లాలోని అంగన్వాడీ సెంటర్‌లలో ఉన్న పిల్లలకు దాదాపు 3331 దుస్తుల తయారీకి క్లాత్ ఊట్కూర్ మహిళా సంగం సమైక్యకు అప్పగించడం జరిగిందన్నారు. సకాలంలో తయారు చేసి అందించాలని సూచించారు. ఉట్కూర్ లో మహిళా సంఘం సభ్యుల ద్వారా క్యాంటీన్ ఏర్పాటు కోసం స్థలం గుర్తించాలని సంబంధిత ఏపీఎం నిర్మలకు సూచించారు. అలాగే పెళ్లిళ్ల తదితర శుభకార్యాలకు(ఫంక్షన్లకు) టెంట్ సౌండ్ బాక్స్ తదితర సామగ్రి ఏర్పాటు కోసం మహిళా సంఘం సభ్యులు ముందుకొచ్చారని వారితో మాట్లాడి హైదరాబాద్‌లో వారికి ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఎంలు జయన్న మాసన్న, ఏపీఎం నిర్మల తదితరులు పాల్గొన్నారు.